ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 14, నవంబర్ 2024 16 పేజీలు





2వ పేజీలో...

# భక్తుల వద్దకే రామయ్య ఆన్‌లైన్ సేవలు

- పాలకమండలి ఏర్పాటు దిశగా అడుగులు
- భద్రాద్రి రామాలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- ఆలయ అభివృద్ధిలో ఈవో సేవలు అభినందనీయం
- మరో మూడు డిజిటల్ సేవలు ప్రారంభం
- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భక్తుల వద్దకే భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఆన్‌లైన్ సేవలు రావడం

# మాయదారి.. కుక్కలు

- ప్రతీ కాలనీల్లో మందలకు మందలు
- చంపడానికి చట్టం ఒప్పుకోదు
- "సుప్రీం" తీర్పు అన్నిచోట్లా వీలుకాదు
- హడలిపోతున్న ప్రజలు
- వాటి అరుపులతో నిద్రలేని రాత్రులు
- మరి ఈ సమస్యకు పరిష్కారమెలా
- క్రూరత్వానికి బలికావడమేనా



2 లో..

ప్రభాతవార్త-అశ్వారావుపేట

వీధికుక్కల సమస్య తీవ్రమవుతున్నది. ఆమధ్య అవి అనేకచోట్ల బతికున్న మనుషుల్నే పీక్కుతిన్న సంఘటనలెన్నో చూశాం. పసిమొగ్గల శరీరాల్ని చీల్చిఛండాడాయి. ఇది ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమైన సమస్య కాదు. అన్నిచోట్లా ప్రజల సాధారణ జీవనానికి ఈ మందలు ఆటంకంగా మారాయి. బయట కాలు పెడితే చాలు అవేం చేస్తాయో.,ఏ క్షణాన వాటి ఆగ్రహానికి బలికావాలో అనే ఆందోళనే అంతటాను. గ్రామ పంచాయతీలు మొదలు మహాకార్పొరేషన్ల దాకా.,ఇది వరకు స్ట్రీట్‌డాగ్స్‌ని నియంత్రించేందుకు రకరకాల విధానాలు అవలంబించేవారు. విషమిచ్చి చంపేయడం.,వ్యానుల్లో కుక్కి ఇతర ప్రాంతాలకు తరలించేసి, ప్రజలకు ఊరట కలిగించడం వంటి చర్యలుండేవి. ఐతే జంతు రక్షణ కోసం మన రాజ్యాంగమే బాసటగా నిలవడం.,అనేక ఏనిమల్ ప్రొటెక్షన్ సొసైటీలు ఈ చట్టాల అమలుకోసం గట్టిగా నిలబడటం వంటి కారణాల నేపథ్యంలో, వీధి కుక్కల నిర్మూలన ఇప్పుడు యావత్‌సమాజానికి పెను ప్రమాదమై కూర్చుంది. తెల్లవార్లూ వాటి అరుపులు, చిన్నపిల్లలు బయట తిరిగే పరిస్థితి లేకపోగా., ఆవరణ గేట్లు పొరపాటున తీసి ఉంటే నేరుగా ఇంట్లోకే ప్రవేశించి,

# దొడ్డు అన్నం... నీళ్ల కూర..!

- -మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు వడ్డన
- -అన్నం తినలేక ఇంటి వద్ద నుంచే బాక్సులు
- -బియ్యం సరఫరా సరే... కూరల మాటేమిటి
- -మెనూ ప్రకారం అందని మధ్యాహ్న భోజనం
- -ఇష్టానుసారంగా వడ్డింపు... విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- -సింగరేణి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీరు

2వ పేజీలో...



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి పాఠశాల ఊరుగొప్ప పేరు దిబ్బ అన్నచందంగా తయారైంది.. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డింపు తీరును చూస్తుంటే ముక్కున వేలేసుకోవాల్సిందే..విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం దొడ్డుగా ఉండటం...కూర మొత్తం



# ప్రియుడే.. హంతకుడు

## హత్య చేసి.. ఆపై పత్తిచేలో మృతదేహాన్ని పాతిపెట్టిన ఘనుడు

- మంచోడని నమ్మితే కడతేర్చాడు...
- భద్రాద్రి జిల్లాలో ఘటన..
- తాసిల్దార్ సమక్షంలో శవం వెలికితీత
- కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు



8వ పేజీలో...

కొత్తగూడెం, నవంబర్ 13 - ప్రభాతవార్త : అతనితోనే తనకు జీవితం... అతనితోనే తనకు సంతోషం.. సుఖం అనుకొని తనకంటే ఎక్కువగా నమ్మి ప్రేమించిన ప్రియురాలిని నమ్మించి గొంతుకోశాడు ఓ దుర్మార్గుడు. తనకు కడదాకా తోడుంటాడని అనుకొని నమ్మిన ఆ ప్రియురాలిని కడతేర్చేశాడు. ఏం జరిగిందో ఏమో తెలియదు... అసలు కారణాలు కూడా ఇంకా తెలియరాలేదు కానీ ప్రియుడే ప్రియురాలిని హత్య చేసి పూడ్చిపెట్టాడు. తనతో ఇన్ని రోజులు కలిసి తిరిగింది అనే అభిమానం కూడా లేకుండా అతి దారుణంగా హత్య చేశాడు. ఈ విషయం ఆలస్యంగా బయటికి వచ్చింది.

# ఎవరు నిజం చెప్తున్నారు..?

- ఆదేశాలు ఇవ్వలేదని ఒకరు చెప్తే... మేమే ఇచ్చామంటూ మరొకరి సమాధానం..
- జంగల్ క్లియరెన్స్ కోసమే అనుమతి
- ఇచ్చామంటున్న ఖమ్మం ట్రాన్స్‌కో ఎస్ఈ...
- ఆ స్థలంలో మినీ స్టోర్ కోసం అంటున్న ఎన్‌పీడీసీఎల్ సీఎండీ
- ఎవరి మాట నమ్మాలంటున్న ప్రజలు..
- సమావేశం వద్ద కాంట్రాక్టర్ల హల్‌చల్...

2వ పేజీలో...

కొత్తగూడెం, ప్రభాతవార్త: "పాల్వంచలోని జెన్కో కాలనీ వద్ద ఉన్న ట్రాన్స్‌కోకు సంబంధించిన పాత సబ్‌స్టేషన్‌కు సంబంధించిన భవనాలు కూల్చివేత, స్క్రాబ్ అక్రమంగా తరలింపు... విషయాలపై రోజుకో కొత్త సమాధానం అధికారులను నుంచి వస్తుండటంతో ప్రజలు ఆశ్చర్యం, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు." అసలు

## శ్రీముత్యాలమ్మ అమ్మవారి గుడి నిధులు

# దుర్వినియోగం

- అమ్మవారి దేవాలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డిపై దుమ్ముగూడెం తహసిల్దార్, సీఐకు గ్రామస్తుల ఫిర్యాదు
- ఆదాయం, వ్యయం లెక్కలు చూపకుండా కాలయాపన చేస్తున్నాడంటూ ఆరోపణ



2వ పేజీలో...

# మాయదారి కుక్కలు

## (మొదటి పేజీ తరువాయి..)

దౌర్జన్యాలకు పాల్పడటం పరిపాటయింది. వాటి పునరుత్పత్తి విపరీతంగా పెరిగి.,కాలనీల్లో అనేక సమస్యలకు కారణమవుతున్నది. "రాబీస్" వ్యాధి రాకుండా టీకాలు వేయించే పరిస్థితి లేదు. అందుకని ప్రజలు భయంగుప్పిట్లో బతుకుతున్నారు. చంపడానికి చట్టాలు అంగీకరించవు. ఇంతరత్రా అనేక నిర్మూలనా మార్గాలున్నా.,పంచాయతీలో మన్సిపాలిటీలో ఆ బాధ్యత చేపట్టాలి. అందుకు వారివద్ద చాలినంత నిధులుండాలి. ఉన్నా పాలకమండళ్ళకు చిత్తశుద్ధి కూడా అనివార్యం. కొన్నిచోట్ల ఇలాంటి చర్యలు చేపడతారు చాలాచోట్ల పట్టించుకోవడం లేదు. మరి ఇలా వదిలేయడమేనా

**చంపేందుకు చట్టం ఒప్పుకోదు :**

ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాలిటీ టు ఏనిమల్స్ ఏక్ట్ (పిసిఎ-సెక్షన్ 11(1)-1960 (అండర్ సెక్షన్-30) కింద ఈ వీధి కుక్కల సంరక్షణ అనివార్యమవుతున్నది. వాటిని చంపకూడదు సరికదా., గాయపరచి అంగవైకల్యానికి కారకులం కాకూడదు. సంతానాబివృద్ధిని అసలే అడ్డుకోరాదు. బర్త్‌కంట్రోల్ ఆపరేషన్లు సయింతం నిషిద్ధం. ఇంకోటేమంటే అవి జన్మించిన చోట్లనుంచి ఇతర ప్రాంతాలకు కూడా తరలించకూడదన్నారు అందులో. నాల్గు మాసాల వయసున్న కుక్కలకు క్రిమిరహిత చికిత్స (స్టెరిలైజ్) చేసి తిరిగి వాటి స్వస్థలాలకు చేర్చాలి. వాటిని ఏరూపంలో హింసించినా.,బానిసలుగా వాడుకున్నా.,చంపినా 1860 ఇండియన్ పీనల్‌కోడ్ లోని సెక్షన్లు 428, 429,ఆర్టికల్ 51ఎ కింద జైలుశిక్ష విధిస్తారు. కాబట్టి ఎవ్వరూ ఏం చేయడానికి వీల్లేదు.

**సుప్రీంకోర్టు చూపిన మార్గం :**

స్వాతిసుధీర్‌చంద్రఛటర్జీ వర్సెస్ మరో 69మంది ప్రతివాదుల మధ్య స్పెషల్‌లీవ్ పిటిషన్ (సివిల్) డైరీ నెంబర్స్ 35287/2022., ఎస్ఎల్‌పి (సి) 35322/2022.,20845/2022 ల ద్వారా దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక పరిష్కారం చూపింది. తర్జన భర్జనలు.,పూర్వపు ముంబై హైకోర్టు (నాగపూర్) తీర్పులపై వాదోపవాదాల అనంతరం గౌరవ జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ జెకె.మహేశ్వరిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం వీధికుక్కల సమస్యకు ఒక మార్గాన్ని చూపింది. ఎవరైతే జంతు ప్రేమికులుంటారో.,వారు వీటిని దత్తత తీసుకుని, వాటి ఆహారం, ఆరోగ్యం, మెరుగైన నివాసం వంటి సదుపాయాలు అందించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇందుకయ్యే ఖర్చుల విషయంలో ఆయా మున్సిపాలిటీలు-గ్రామ పంచాయతీలు ముందుకు వచ్చి, జంతుసంరక్షణ బాధ్యతలు చేపట్టేందుకు అంగీకరించే వ్యక్తులు లేదా సంస్థలను గుర్తించి వాటితో సమన్వయం చేసుకుంటూ.,సాధారణ జనజీవనానికి ఆటంకం కలుగకుండా చూడాలని చెప్పారు. వాటి ఆహార విషయంలోకూడా ఔత్సాహిక సంస్థలు, వ్యక్తుల తో స్థానిక సంస్థల అధికారులు సంయుక్తంగా ఒక కార్యాచరణ రూపొందించుకుని, వీధికుక్కల క్రూరత్వం, అరుపులతో ఏర్పడే సౌండ్‌పొల్యూషన్స్, నుంచి ప్రజలను కాపాడాలని తీర్పులో స్పష్టం చేశారు. ఐతే దేశంలోని ప్రతీ ప్రాంతంలోనూ ఇలా జంతు ప్రేమికులూ.,స్థానిక సంస్థల అధికారులూ కలిసి మెలిసి కాట్లకుక్కల సమస్యకు ఈ తీర్పులో చెప్పినట్లుగా పరిష్కారం చూపగలరా అంటే, సాధ్యం కాదుకదా. మరి మనకు మరో దారేది ? ఏదో ఒకటి చేసి మాత్రం ప్రతీచోటా ఆయా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, కుక్కల బారినుంచి ప్రజలను కాపాడటం అత్యవసరం. ఈ అంశాన్ని ప్రభాతవార్త ఇంతకుముందు కూడా చర్చించడం జరిగింది. పదేపదే చెప్పినందువల్ల ఏదో ఓ విభాగం స్పందించి పరిష్కారం చూపదా అనే ఆశ సహజం కదా.

---

# ఎవరు నిజం చెప్తున్నారు..!?

## (మొదటి పేజీ తరువాయి..)

ఎవరి మాట నమ్మాలి.. ఎవరు నిజం చెప్తున్నారు.. ఓ అధికారి కేవలం అక్కడ ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని కాంట్రాక్టు ఇచ్చామని చెప్తుంటే.. మరో ఉన్నతాధికారి మాత్రం అక్కడ మినీ స్టోర్ పెడతాం.. అందుకే భవనాలు కూల్చివేయడం, మొత్తం క్లీన్ చేయిస్తున్నామని చెప్తున్నారు. అయితో ఇందులో ఎవరు అబద్ధమాడుతున్నారు.. ఎవరు కాంట్రాక్టర్‌కు కొమ్ము కాస్తున్నారు... ఎవరు దీని వెనుక ఉన్నారు.. అనే విషయాలపై పలువురు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై ట్రాన్స్‌కో ఖమ్మం ఎస్ఈని వివరణ కోరగా.. తాను కేవలం ఆ స్థలంగా ఉన్న పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగింపు కోసమే అనుమతులు ఇచ్చామని చెప్పారు. ఇదే విషయంపై ఎన్‌పీడీసీఎల్ సీఎండీని వివరణ కోరగా.. ఆ స్థలంలో మినీ స్టోర్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం, అందుకే మొత్తం క్లీన్ చేస్తున్నామని చెప్పడంతో అసలు ఇద్దరు అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ప్రజలు అవాక్కయ్యారు. అసలు ట్రాన్స్‌కోకు సంబంధించిన స్థలంలో ఎన్‌పీడీసీఎల్ సంస్థ ఎలా మినీ స్టోర్‌ను ఏర్పాటు చేస్తుందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు చెప్పే సమాధానాలు పొంతన లేకపోవడంతో ప్రజలు తికమక పడుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

**- భవనాలు కూల్చివేతకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు : ఖమ్మం సర్కిల్ ఎస్ఈ**

ఈ విషయమై ఖమ్మం సర్కిల్ ఎస్ఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా... మేం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కేవలం ఆ స్థలంలో ఉన్న చెత్తను తొలగించడానికి మాత్రమే అనుమతులు ఇచ్చాం. జంగిల్ క్లియరెన్స్ కోసమే అనుమతులు ఇచ్చాం. కానీ భవనాలు కూల్చివేయమని చెప్పలేదు. ఈ విషయాన్ని 'వార్తా' పత్రికలో చూసి తెలుసుకున్నాను. దీనికి సంబంధించి సదరు అధికారులకు నోటీసులు పంపించాము. పూర్తి వివరాలు తనకు పంపాలని చెప్పాం.

**- ఆ ప్రదేశంలో మినీ స్టోర్ ఏర్పాటు చేయనున్నాం : ఎన్‌పీడీసీఎల్ సీఎండీ**

ఈ విషయమై ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వివరణ కోరగా... ఖమ్మం స్టోర్స్ నుంచి జిల్లాలోని మారుమూల ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం పలు ప్రాంతాలకు మెటీరియల్ అందించడంలో అధిక భారం పడుతోంది. అందుకే పాల్వంచలోని ఉన్న స్థలాన్ని శుభ్రం చేయించి అక్కడ మినీ స్టోర్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఎన్‌పీడీసీఎల్ డివిజనల్ విభాగంలో మినీ స్టోర్ ఏర్పాటుకై క్లీన్ చేపించాలని తెలియజేశాం. ఏదైతే మెటీరియల్ మిస్ అయిందని అంటున్నారో దానిపై పూర్తి వివరాలు తెలుసుకుంటామని తెలిపారు. అక్కడికి వచ్చిన కాంట్రాక్టర్లు ఎవరు నన్ను కలవలేదు. నేను కూడా కాంట్రాక్టర్‌తో మాట్లాడలేదు. అయితే స్క్రాబ్ తరలింపు అనేది ఎవరి సొంత నిర్ణయం కాదు, ఒకవేళ ఎవరైనా అలా చేస్తే వారి ఉద్యోగాలో పోతాయి. పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

**- సమావేశం వద్ద కాంట్రాక్టర్ల హల్‌చల్...**

కానీ ఇక్కడ అందరినీ ఆశ్చర్యం వ్యక్తం చేసే మరొక కోణం కూడా బయటపడింది. ఎటువంటి అనుమతులు లేని భవనాలు కూల్చివేసిన కాంట్రాక్టర్లు కూడా సీఎండీ నిర్వహించిన సమావేశానికి హాజరుకావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

తమను ఎవరు ఏమీ చేయలేరని, ఎన్ని వార్తలు వచ్చినా తమకేం కాదని, అధికా రులకు ముందే తెలుసునని చెప్పుకోవడం కొసమెరుపు. ఉన్నతాధికారులతో మొత్త మాట్లా డుకున్నామని, తమను ఏ పత్రిక విలేఖరులు ఏమీ చేయలేరని, తాము చెప్పిందే వేదం అంటూ పలువురు కాంట్రాక్టర్ల మాటలను చర్చించుకుంటున్నారు.

---

# భక్తుల వద్దకే రామయ్య ఆన్‌లైన్ సేవలు

## (మొదటి పేజీ తరువాయి..)

హర్షణీయమని స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం దేవస్థానంలో నూతనంగా రూపొందించిన మూడు డిజిటల్ సేవలను ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని చిత్రకూటమండపంలో కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. భక్తులను ఆకర్షించేలా దేవస్థాన ఈవో కృషి అభినందనీయమని అన్నారు. ఇటీవల ఆన్‌లైన్‌లో శ్రీస్వామి వారి ఆర్జిత సేవలు, ప్రసాద రుసుము వివరాలను పొందుపరిచారని, అదేవిధంగా నూతనంగా అన్నదానం, ప్రోటోకాల్, వస్త్ర సమర్పణకు సంబంధించి డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చారని అన్నారు. భద్రా ఇటీవల తాము ఒక ప్రముఖ దేవస్థానానికి వెళ్ళగా అక్కడ పీఠాధిపతులే నిర్వహణ బాధ్యతను చూస్తారని, దీంతో ఎటు వైపు వెళ్ళాలి ... ఎక్కడ పూజలు నిర్వహించాలని అని వివరించే వారే లేరని వాపోయారు. కానీ భద్రాద్రి దేవస్థానంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తప్పకుండా దేవస్థాన యంత్రాంగాన్ని సంప్రదిస్తే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. భక్తులకు అందజేసే ప్రసాదాల నాణ్యత విషయంలో దేవస్థానం రాజీ పడడం లేదని కొనియాడారు. భద్రాచలం వచ్చే భక్తులు అన్ని దేవాలయాలను దర్శించుకునేందుకు కూడా రూట్ మ్యాప్‌ను రూపొందించనున్నట్లు తెలియజేశారు. భద్రాచలం వచ్చే భక్తులు గోదావరి నది స్నానానికి వెళ్ళినప్పుడు ప్రమాదాలకు గురి కాకుండా లోతు యొక్క వివరాలను తెలిజేలా నదిలో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం కోసం ఇరిగేషన్,పంచాయతీ అధికారులను ఆదేశించామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకం కింద సత్రం నిర్వహించడం శుభపరిణామమన్నారు. సత్రం పూర్తి అయ్యాక దేవస్థానానికి అప్పగిస్తే సుమారు 1000 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. దేవస్థాన అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యేగా సాయ శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. భద్రాద్రి పాలకమండలి అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందని, సానుకూలంగా స్పందించారని అన్నారు. భద్రాద్రి దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కంకణబద్ధులై ఉందని అన్నారు. భద్రాద్రి రామాలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించనున్నారు.

**-ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మాట్లాడుతూ ... సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇటీవలనే ఆన్‌లైన్‌లో పొందుపరిచిన స్వామి వారి యొక్క పూజా, ప్రసాద వివరాలను భక్తులు సద్వినియోగం చేసుకుంటున్నారని, అదే తరుణంలో మరో మూడు డిజిటల్ సేవలైన (అన్నదానం, ప్రోటోకాల్, వస్త్ర సమర్పణ)లను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. స్వామి వారి సేవలో పాల్గొనే భక్తులకు వారి ఫోటో ద్వారా అన్నదానం స్వీకరించు నిమిత్తం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు టోకెన్ పొంది శ్రీస్వామి వారి అన్నప్రసాద సౌకర్యం కల్పించడం కొరకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రోటోకాల్ దర్శనం కావాల్సిన భక్తులు, ప్రోటోకాల్ కార్యాలయంలో డిజిటల్ సేవ ద్వారా వివరాలను నమోదు చేయించుకుని దేవస్థానం ఇచ్చే టోకెన్ ద్వారా స్వామివారిని దర్శించుకునే వీలును కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీస్వామివారికి భక్తులు సమర్పించే వివిధ వస్త్రాలను బార్‌కోడ్ ద్వారా డిజిటలైజేషన్ చేయబడునని వివరించారు. కావున భక్తుల అందరూ కూడా డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, తమకు తోచిన సలహాలను, సూచనలను దేవస్థానం యంత్రాంగానికి గాని, నేరుగా తనకు గాని వివరించాలని కోరారు. సమావేశంలో ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవాని ప్రసాద్, ఈఈ రవీంద్రరాజు, పర్యవేక్షకుడు సాయిబాబా, కత్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

---

# శ్రీముత్యాలమ్మ గుడి నిధులు దుర్వినియోగం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయానికి చెందిన నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ దుమ్ముగూడెం గ్రామస్తులు బుధవారం దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్‌కు, సీఐ బొడ్డు అశోక్‌బాబుకు ఫిర్యాదు చేశారు. ఎంతో పేరు, ప్రతిష్టలు ఉన్న అమ్మవారి దేవాలయం గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులు, దాతలు ఇచ్చిన విరాళాలతో దినదినాభివృద్ధి చెందుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా పలు రాష్ట్రాలలో అమ్మవారి మహిళలు దేవాలయ ప్రతిష్ట ప్రసిద్ధి గాంచింది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒక్కసారి శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను అత్యంత వైభవంగా 9 రోజుల పాటు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి గ్రామసభ నిర్వహించి దేవాలయ అభివృద్ధి కోసం దేవాలయ పాలకమండలిని స్టీరింగ్ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో గత రెండున్నర సంవత్సరాల క్రితం దుమ్ముగూడెం గ్రామానికి చెందిన చుక్కా గణేష్‌రెడ్డిని చైర్మన్‌గా గ్రామసభలో ఎన్నుకుని కొంతమందిని పాలకవర్గ సభ్యులుగా నియమించారు. అతనికంటే ముందు చైర్మన్‌గా పనిచేసిన వ్యక్తి నుండి అమ్మవారికి సంబంధించిన బంగారు, వెండి ఆభరణాలు కొంత నగదును నూతన కమిటీ చైర్మన్‌కు స్టీరింగ్ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో అప్పగించారు. తరువాత చుక్కా గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి జాతరను 2023 ఫిబ్రవరిలో నిర్వహించారు. జాతర అనంతరం గ్రామసభ నిర్వహించి స్టీరింగ్ కమిటీ సభ్యులు గ్రామస్తుల సమక్షంలో జాతర నిర్వహణ, ఆదాయం, వ్యయం లెక్కలు రెండున్నర సంవత్సరాల పాటు దేవాలయానికి వచ్చిన ఆదాయ వివరాలను గ్రామసభలో వెల్లడించాల్సి ఉండగా ... రేపు, మాపు అంటూ కాలయాపన చేయడంతో గ్రామస్తులు, భక్తులు విసిగెత్తిపోయారు. ఇదే జమ ఖర్చుల విషయాన్ని స్టీరింగ్ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా నడుచుకుని కమిటీ చైర్మన్ సభ్యులను కూర్చోబెట్టి, లెక్కలు అప్పగించాల్సింది పోయి స్టీరింగ్ కమిటీ సభ్యులు కూడా తాత్సారం చేయడంతో గ్రామస్తుల్లో ఆగ్రహం వ్యక్తమయింది. దీంతో విసిగి చెందిన గ్రామస్తులు, భక్తులు ఇదే ధోరణి కొనసాగితే అమ్మవారి దేవాలయ ప్రతిష్ట, భక్తుల మనోభావాలు పూర్తిగా దెబ్బతిని అమ్మవారి దేవాలయ ప్రతిష్టనే దెబ్బతినే పరిస్థితి నెలకొని ఉండడంతో గత్యంతరం లేక దేవస్థానం చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి వ్యవహార శైలీపై విసుగుచెందిన గ్రామస్తులు, భక్తులు బుధవారం దుమ్ముగూడెం తహసిల్దార్‌కు, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు . అమ్మవారి దేవాలయం చైర్మన్ సక్రమంగా గుడికి రావడం లేదని భక్తులు, గ్రామస్తులు అమ్మవారి ఆదాయం, ఖర్చులు విషయమై అడుగుతారనే ఉద్దేశ్యంతో దేవాలయానికి కూడా రావడం లేదంటూ ఫిర్యాదులో పేర్కొనడం విశేషం.

**-నూతన స్టీరింగ్ ఎంపిక చేసుకున్నా ప్రయోజనం శూన్యం**

దేవాలయ అభివృద్ధిలో భాగమై ప్రతీ రెండు సంవత్సరాలకు ఒక్కసారి దేవాలయానికి నూతన కమిటీ ఎంపికలో కీలక భూమిక పోషిస్తున్న స్టీరింగ్ కమిటీలో ఉన్న సభ్యులు ఒకరిద్దరూ మృతిచెందగా ... మరొక ఇద్దరు వృద్ధాప్యం రావడంతో ఇటీవల నూతనంగా స్టీరింగ్ కమిటీని గ్రామసభ నిర్వహించి ఎన్నుకున్నారు. ఈ గ్రామసభలో నూతనంగా ఎన్నికైన స్టీరింగ్ కమిటీ సభ్యులు వారం రోజుల్లో చైర్మన్, కమిటీ సభ్యుల నుంచి జమ ఖర్చులను తీసుకుని గ్రామసభలో వెల్లడిస్తామని, తదుపరి నూతన కమిటీని ఎంపిక చేద్దామని గ్రామపెద్దలకు, భక్తులకు హామీ ఇచ్చినా అది నెరవేరలేదు. వారు కూడా కాలయాపన చేస్తుండడంతో విసుగుచెందిన గ్రామస్తులు ఇంకెంతకాలం కాలయాపన చేస్తూ గడుపువస్తారంటూ విభేధించి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం విశేషం. ఎంతో పేరు ప్రతిష్టలు గాంచిన శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ పరిస్థితి ఈ విధంగా వస్తుందని కళలో కూడా ఊహించలేదని పలువురు గ్రామపెద్దలు, భక్తులు మనోవేధన చెందుతున్నారు. దేవాల యాన్ని నిర్మించుకుని గ్రామస్తులు, భక్తుల ఆధ్వర్యంలోనే అమ్మవారి గుడిని దినదినా భివృద్ధి చేసి రాష్ట్రంలోనే కాకుండా పలు రాష్ట్రాల్లో కూడా అమ్మవారి దేవాలయ ప్రసిద్ధికెక్కించిన తీరు ప్రస్తుత పరిస్థితి తీరును చూసి అమ్మవారి భక్తులు ఆవేదన చెందుతున్నారు.

---

# దొడ్డు అన్నం...నీళ్ల కూర..!

నీళ్ల చారును తలపిస్తుండటం గమనార్హం..విద్యార్థులు మధ్యాహ్నం సమయంలో ఎంతో ఆకలిగా అన్నం తినేందుకు వెళ్తే తీరా అన్నం వడ్డించే కూరను చూసి సగం ఆకలిచావాల్సిందే.. అన్నం మొత్తం ముద్దలు మొద్దలుగా దొడ్డుగా ఉండటంతో అన్నం ముద్ద గొంతు దిగడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. అంతే కాదు విద్యార్థులకు మెనూ ప్రకారం వండాల్సిన కూరగాయల విషయమైతే చెప్పనవసరం లేదు. ఆరోజుకు ఏది చవకగా ఉందో చూడటం ఆకూరలో మొత్తం పులుసు పేరుతో నీళ్లకూరను వడ్డిస్తూ వస్తున్నారని విద్యార్థులు పేర్కొంటున్నారు. బుధవారం సింగరేణి పాఠశాలలో మధ్యాహ్న భోజనంను 'వార్త' పరిశీలించగా అన్నం మొత్తం దొడ్డుగా ముద్దలు ముద్దలుగా ఉండటం..బెండకాయ కూరమొత్తం నీళ్లను తలపించడం స్వయంగా పరిశీలించడం జరిగింది. ఇదేంటని మధ్నాహ్న భోజనం వండే సిబ్బందిని ప్రశ్నిస్తే బియ్యం అంతే వస్తున్నాయని బస్తాతీరు బియ్యం అంటూ నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడం విశేషం. అంతే కాదు ఇక్కడ మెనూ చార్ట్ లేదని ప్రశ్నిస్తే తమకు ఇంకా ఇవ్వలేదంటూ జవాబు చెప్పడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకం లక్ష్యం నీరుగారుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

**తినలేక ఇంటి వద్ద నుంచే భోజనం**

పాఠశాలలో పెట్టే భోజనం తినలేక ఇంటి వద్దనుంచే భోజనం విద్యార్థులు భోజనంను తెచ్చుకోవడం విషేశం. 'వార్త' ఇంటి వద్ద నుంచి బాక్సులు తెచ్చుకుని తింటున్న విద్యార్థులను ప్రశ్నిస్తే ఇక్కడ పెట్టే భోజనం ఏ మాత్రం బాగుండటం లేదని తేల్చి చెప్పుతున్నారు. ఆ అన్నం తింటే తమకు జీర్ణం కావడం లేదని కడుపులో ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే తాము ఇంటి వద్ద నుంచి భోజనాలు తెచ్చుకుంటున్నామని విద్యార్థులు చెప్పున్నారు. ఇటు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ విద్యాధికారులు ఇప్పటికైనా మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించి విద్యార్థులకు మెరుగైన భోజనం వడ్డింప చేస్తారో లేక తమకు పట్టనట్లు వ్యవహరిస్తారో వేచి చూడాలి మరి.

# ప్రియురాలిని హత్య చేసి తల్లి సాయంతో పూడ్చిపెట్టిన ప్రియుడు

## తహసిల్దార్ సమక్షంలో శవం వెలికితీత

జూలూరుపాడు ప్రభాతవార్త: ప్రియురాలిని అతికిరాతకంగా హత్య చేసి తల్లి సహాయంతో పూడ్చిపెట్టిన ఘటన మండల పరిధిలోని మాచినేని పేట తండాలో



చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి మాచినేనిపేట తండాకు చెందిన భానోత్ వీరభద్రం అనే వ్యక్తికి కొత్తగూడెం ఓ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు స్వాతి అని మహిళలతో పరిచయ ఏర్పడింది అది కాస్త వివాహేతర సంబంధంగా మారింది స్వాతి తో పరిచయానికి ముందే వీరభద్రంకు మాచినేనిపేట తండాకు చెందిన నందినితో వివాహం జరిగింది ఇటీవల జరుగుతున్న ఆర్థిక లావాదేవీల కారణంగా ప్రియురాలు స్వాతిని అడ్డు తొలగించుకోవాలని ఉద్దేశంతో మూడు రోజుల క్రితం ప్రియురాలు స్వాతిని ప్రియుడు బానోతు



వీరభద్రం హత్య చేసి తల్లి సహాయంతో తన పత్తి చేనులో పూడ్చిపెట్టాడు ఈ విషయం ఆ నోట ఈ నోటా పోలీసుల వరకు చేరింది వీరభద్రాన్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో విషయాన్ని ఒప్పుకున్నాడు హత్యకు పాల్పడిన వీరభద్రం ను వెంటబెట్టుకొని పూడ్చిపెట్టిన స్థలము వద్దకు వెళ్లి తాసిల్దార్ స్వాతి బిందు సమక్షంలో శవాన్ని వెలికి తీశారు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో సిఐ ఇంద్రసేనారెడ్డి విచారణ చేపట్టారు

ప్రియురాలిని హత్య చేసిన హంతకుడిని కఠినంగా శిక్షించాలి

ప్రియురాలిని నమ్మించి హత్య చేసిన హంతకుడు మాచినేని పేటకు చెందిన వీరభద్రం ను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి భానోత్ ధర్మ డిమాండ్ చేశారు. బుధవారం జూలూరుపాడు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనను నమ్మి వచ్చిన తన ప్రియురాలని వీరభద్రం హత్య చేసి చేన్లో



పూడ్చిపెట్టిన సంఘటన సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని అన్నారు ఆడపిల్లలకు మహిళల హక్కుల కోసం ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ వారి రక్షణ బాధ్యత కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హంతకుడు వీరభద్రం ను నిర్భయ చట్టం కింద కఠినంగా శిక్షించాలని ధర్మ కోరారు.దేశంలో ఆడపిల్లల పైన దాడులు విపరీతంగా పెరిగిపోతున్న స్థితిలో సమాజం లో మహిళల రక్షణ కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్ధులు కావాలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ వారు తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ధర్మా వెంట పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, మండల నాయకులు రాయల సిద్దు, మధు బొర్ర శీను తదితరులు ఉన్నారు

# నేరాలు-దారుణాలు

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ..ఇద్దరికి తీవ్రగాయాలు

కూసుమంచి, నవంబర్ 13 (ప్రభాతవార్త) : పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోని విద్యుత్ శాఖ ఏడీఈ కార్యాలయం సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు క్యాంపు కార్యాలయంలో పనిచేసే వీరబాబు, గంగబండ తండాకు చెందిన వడ్డియా వాచ్య ఇరువురి ద్విచక్ర వాహనాలు ఢీ కొనగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక పోలీసులు తమ వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం క్రైం, నవంబర్ 13 - ప్రభాతవార్త: జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని గుంపెన గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సందర్శించడం జరిగింది. అక్కడ విధుల్లో ఉన్న అధికారులను



కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులుదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్సై ఇన్స్పెక్టర్ నాగరాజు, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్, చంద్రుగొండ ఎస్సై స్వప్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఖమ్మం పోలీస్ కమీషనర్

### - స్వయంగా తేమ శాతాన్ని తనిఖీ చేసిన సిపి



తల్లాడ, నవంబర్ 13, ప్రభాతవార్త: తల్లాడలో సీసీ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తనిఖీ చేశారు. అంగరక్షకులు లేకుండా, స్థానిక సిబ్బందికి సమాచారం లేకుండా పోలీస్ కమీషనర్ జిన్నింగ్ మిల్‌ను తనిఖీ చేయడం చర్చనీయాంశంగా మారింది. దాదాపు దశాబ్ద కాలంగా పోలీస్ కమీషనర్ స్థాయి అధికారి ఏనాడూ తనిఖీలకు వచ్చిన దాఖలాలు లేవు. ఈ సందర్భంగా సిపి సీసీఐ బయ్యర్ ఉమేష్



జ్ఞానేశ్వర్ త్యాడితో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్ళు చేయాలని, తేమ శాతాన్ని ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకుని కొనుగోలు చేయమని కోరారు. ఈ సందర్భంగా పలు రికార్డులకు సిపి స్వయంగా తనిఖీ చేయడంతో పాటు తేమ శాతాన్ని కూడా ఆయనే స్వయంగా వాహనాల వద్దకు వెళ్లి బయ్యర్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్ యజమానులు, బయ్యర్‌లకు రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేయమని సిపి ఎస్సై కొండలరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి అసిస్టెంట్ సెక్రటరీ వాసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వెన్నవెల్లి హరిజనవాడలో వెలగని వీధిలైట్లు

కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని వెన్నవెల్లి హరిజనవాడలో గత నెల రోజుల నుండి వీధిలైట్లు వెలగకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. విష సర్పాలు రోడ్లపైకి వచ్చి ఇళ్ళలోకి వస్తున్నాయని గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. సెక్రటరీకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని వీధిలైట్లకు మరమ్మత్తులు చేయించాలని కోరారు.

## తల్లాడలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



తల్లాడ, నవంబర్ 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన తల్లాడలో స్వాతంత్ర్య సమరయోధుడు కొమ్మినేని





రామయ్య అయ్యప్పస్వామి 18వ పడి పూజా కార్యక్రమం బుధవారం కన్నులపండుగగా నిర్వహించారు. కొత్తగూడెం రోడ్డులో గల రామయ్య ఇంటి వద్ద పడిపూజా కార్యక్రమానికి నాలుగు మండలాల నుండి అయ్యప్ప



భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామియే అయ్యప్ప అంటూ అయ్యప్ప నామ శరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో అయ్యప్ప భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనగా పలువురు కొమ్మినేని రామయ్య కుటుంబ సభ్యులను సన్మానించారు. అయ్యప్ప 18 మెట్లను అందంగా అలంకరించారు. అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారి జవ్వాజి సుబ్బారావు, నరసింహారావు, పెరిక నాగేశ్వరరావులు కొమ్మినేని రామయ్య దంపతులను సన్మానించారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### - త్రీటౌన్ సీఐ శివప్రసాద్



కొత్తగూడెం క్రైం, నవంబర్ 13 - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు సీఐ శివ ప్రసాద్ తన సిబ్బంది తో కలిసి గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. అనంతరం సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ... సమాజంలో విద్యార్థులు చెడు అలవాట్లపై మొగ్గు చూపుతున్నారు వారి జీవితాలను గుగ్గిపాలు చేసుకుంటూరు, మీ తల్లిదండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కానీ మీరందరూ ఈ ద్రవ్యాలపై అలవాటు పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారు ఇప్పటికైనా మీరు ఉన్నత చదువులు చదువుకొని మీ జీవితాలను బంగారు బాట నడుచుకుంటారని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్ఎం, సిబ్బంది తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఆదివాసీల పాతకాలపు సాంప్రదాయాలతో మ్యూజియం డెవలప్‌మెంట్

## -మట్టితో నిర్మాణం చేపట్టే

## ఇంటి నిర్మాణానికి పీవో భూమి పూజ

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను డెవలప్ చేయడానికి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా పాతకాలపు ఇంటి నిర్మాణానికి ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం భూమి పూజ నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో గిరిజన పూజారులతో కలిసి మట్టితో నిర్మాణం చేపట్టే ఇంటి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నార్తెన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వరుణ్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. భూమి పూజ చేసే గిరిజనులు ముందు రోజు రాత్రి నవధాన్యాలను పూజ చేసే ప్రదేశంలో



రాయగా పోసి దానిపై బుట్టకప్పి మరుసటి రోజు ఉదయం బుట్ట తీయగానే పోసిన రాసులు సక్రమంగానే ఉంటే ఎటువంటి కీడు వాటిల్లదని, చిందర వందరగా అయిపోతే కీడు జరుగుతుందని నమ్ముతారని అన్నారు. ఆ విధంగా ఆదివాసి గిరిజనుల సాంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ముక్కోటి నాటికి మట్టి ఇల్లు, చేపల చెరువు, వంట షెడ్డు నిర్మాణం పూర్తయ్యే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ముక్కోటికి వచ్చే పర్యాటకులు తప్పనిసరిగా మ్యూజియంకి వచ్చేలా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ట్రైకార్ జీఎం శంకర్రావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ భాస్కరన్, ఏవో రాంబాబు, డిటిఆర్ఓఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఏసీఎంవో రమణయ్య, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, డీఎస్ఓ ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం క్యూరేటర్ వీరాస్వామి, పూజారులు కారం బొర్రయ్య, సమ్మక్క సారక్క పూజారి సీతారాం, మహిళా పూజారులు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు కమిషన్ సభ్యులు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని బుధవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు దేవస్థానం



కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చక స్వాములు మేళతా ళాలతో ఘనంగా స్వాగతం పలికారు. బలిపీఠం వద్ద పూజలు జరిపి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీతాయారమ్మ వారిని, శ్రీఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి పట్టు వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో రాంబాబు, ఏఈఓ శ్రవణ్ కుమార్,ఏసీఎంఓ రమణయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏటీడీవో చంద్రమోహన్, తహసిల్దార్ శ్రీనివాస్, దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా, ఆర్ఐ నరసింహారావు పాల్గొన్నారు.



# వర్క్‌బుక్స్ ముద్రణకు టెండర్‌ల ప్రక్రియ పూర్తి

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల గిరిజన ప్రాథమిక, ఆశ్రమం పాఠశాలలో విద్యనభ్యసించు విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థిని, విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాలు అవగతం చేసుకొని సులభంగా విద్య నేర్చుకోవడానికి అనువుగా వర్క్ బుక్స్ ముద్రించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాఠశాలలకు సరఫరా చేయడానికి టెండర్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం తన చాంబర్‌లో వర్క్ బుక్స్ ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో, కమిటీ సభ్యుల సమక్షంలో టెండర్ ప్రక్రియ ప్రారంభించామని టెండర్లో అతి తక్కువ రేట్ కోడ్ చేసిన ఏజెన్సీలకు వర్క్ బుక్స్ ముద్రించ దానికి అవకాశం కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. టెండర్ ప్రక్రియలో ఎంపిక చేయబడిన యజమానులు 3,4,5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్, గణితం వర్క్ బుక్స్ 5151 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాఠశాలలకు, ఖమ్మం జిల్లాలో 460 వరకు బుక్స్ ముద్రణ చేసి అందిస్తారని వాటిని ఏటిడిఓల ద్వారా సంబంధిత పాఠశాలలకు సరఫరా చేసి విద్యార్థిని,విద్యార్థులకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, డిఎంజిసిసి సమ్మయ్య, ఏటీడీఓ అశోక్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది, ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ మండలాల ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో గుర్తు తెలియని మగ శవం లభ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం గోదావరి నది సమీపంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి లభ్యమైనట్లు పట్టణ ఎస్సై పీ.వీ.ఎన్.రావు బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ... చనిపోయి ఉన్న వ్యక్తి సుమారుగా 50 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్యలో కలిగి ఉండి, చామనచ్ఛాయా శరీర రంగు కలిగి, నలుపు తెలుపు, రంగు జుట్టు కలిగి ఉండి యెల్లో రంగు నిలువు గీతలు చొక్కాని ధరించి, గడల లుంగీతో ఉన్నాడని తెలియజేశారు. ఇతను వెంట ఒక లగేజీ బ్యాగ్ కూడా ఉందని, పైన పేర్కొన్న వ్యక్తి యొక్క తాలూకా కుటుంబసభ్యులు కానీ, బంధువులు అతనికి కావాల్సిన స్నేహితులు కానీ గుర్తు పట్టిన యెడల భద్రాచలం పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712682106ను సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

బూర్గంపహాడ్ ,నవంబర్ 13,ప్రభాతవార్త:



మొరంపల్లి బంజర పశువైద్యశాల పరిధిలోని మునలమడుగు గ్రామంలో (జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ )వారి సౌజన్యంతో గోపాలమిత్ర .గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం డాక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు 40 గేదెలను తీసుకురాగా వైద్యులు చూడు పరీక్షలు, గర్భకోశ వ్యాధి పరీక్షలు, చేసి మందులు ఇవ్వడం జరిగింది .30 దూడలకు నట్టల మందు త్రాగించడం జరిగింది. కార్యక్రమా నంతరం డాక్టర్ రాజేందర్ రైతులకు పాడి పశువుల పెంపకంలో మెలుకలు ,తీసుకోవలసిన జాగ్రత్తలు పశుగ్రాసాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. కార్యక్రమానికి పశువైద్య సిబ్బంది. గోపాల మిత్రులు (జాతీయ మానవ జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి తాతిరెడ్డి గోవిందరెడ్డి, సిహెచ్ కిరణ్, కె నాగేశ్వరరావు పాల్గొన్నారు

# తాళ్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ

బూర్గంపహాడ్ ,నవంబర్ 13,ప్రభాతవార్త:

బూర్గం పహాడ్ మండల పరిధిలోని ఇరవెండి లో తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, నీలిమ దంపతుల సౌజన్యంతో



బుధవారం 12 సైకిళ్ళు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమశ్రీ కి ఈ సైకిళ్లను అందజేశారు. పాఠశాలలకు వచ్చే బాలికలకు ఇబ్బందులు లేకుండా సైకిళ్లు అందించినట్లు ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, విజయ రేణుక, జగన్మోహన్, వనమా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నూరేళ్ళ ఉత్సాహం ఉరకలేయాలి

## -వాడవాడలా ఎర్ర జెండా ఎగరాలి

## -పార్టీ పురోభివృద్ధికి సైనికుల్లా పని చేద్దాం

## -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వందేళ్లు అయిన సందర్భంగా ఆ ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు పార్టీ పురోభివృద్ధికి సైనికుల్లా ఉరకలేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. బుధవారం స్థానిక పార్టీ డివిజన్ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1925 వ సంవత్సరంలో పేదలు,బడుగు,బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల కోసం సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. ఈ నూరేళ్లలో అనేక కష్టాలు నష్టాలు ఆటుపోట్లు ఎదురయ్యాయని, ఈ సుదీర్ఘ పోరాటంలో ఎన్నో త్యాగాలు ఉన్నాయని అన్నారు.. ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చినప్పటికీ ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సిపిఐ అని అన్నారు. సిపిఐని లేకుండా చేద్దామని అనేక శక్తులు వ్యక్తులు ప్రయత్నించినప్పటికీ వారే కనుమరుగయ్యారని, నేటికి కూడా ఎర్రజెండా రెపరెపలాడుతూనే ఉందని అన్నారు. శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందని, అదే పరిస్థితి భవిష్యత్తులో ఇక్కడ కూడా రానుందని చెప్పారు. అధికారం కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఐ పార్టీకి తిరుగులేదని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు అనేక ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలు ఇప్పించేందుకు అనేక పోరాటాలు చేసి నిరుపేదల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ సిపిఐ అని, ప్రజల కోసం జైలు నిర్బంధాలను చవిచూసిందని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వాడవాడలా సిపిఐ జెండాలు రెపరెపలాడాలని, సిపిఐ పోరాటాన్ని త్యాగానికి ప్రజలకు వివరించాలని పాషా సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరు వెంకటేశ్వరరావు, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నారాటి ప్రసాద్, ఆచంటి ప్రసాద్, నూప పోతయ్య, పాల్వంచ రామారావు, నూపా తిరుపతి, భద్రాద్రి వెంకటేశ్వరరావు, ఎల్లారెడ్డి, ఎస్వీఎస్ నాయుడు, కృష్ణ, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లాలో 39 కేంద్రాలు... 13845 మంది అభ్యర్థులు**

**- పరీక్షా కేంద్రాలకు అరగంట ముందుగానే చేరుకోవాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ - 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు



ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 39 కేంద్రాలలో 13845 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు 39 మంది, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 39, ఫ్లయింగ్ స్క్వాడ్ 6, అభ్యర్థులను గుర్తించుటకు గాను 139 మంది అధికారులు, రూట్ ఆఫీసర్లు 5, అబ్జర్వర్లు 40 మంది వీరు కాక స్టేట్ నుండి



కూడా అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహరీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతో పాటు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించే ముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు, ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ టీమ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఇన్విజిలేటర్లను నియమించుకోవాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సమయానుకూలంగా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సెంటర్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఏం. లను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. అభ్యర్థులు టిజిపిఎస్సి పోర్టల్ నుండి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్



కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే కేంద్రాల్లో ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్స్, ప్రచార సామాగ్రి లను తొలగించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల నిర్వహణ సమయంలో మూసివేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష హాలులోకి ఎవరిని కూడా సెల్ ఫోన్ అనుమతించబోమని, కేవలం చీఫ్ సూపరింటెండెంట్ లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి అర గంట ముందే హాజరు కావాలని, సెల్ ఫోన్, క్యాలికులేటర్, ఎలక్ట్రానిక్ గూడ్స్, గాడ్జెస్ లను, ఎలాంటివి పరీక్ష హాలులోకి అనుమతించబోమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలను సాఫీగా ఎలాంటి మాల్ ప్రాక్టీసు కు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. సమీక్ష సమావేశం అనంతరం పరీక్షల నిర్వహణకు విధులు నిర్వర్తించే అధికారులకు, అబ్జర్వర్లకు పరీక్షా సమయంలో తీసుకోవలసిన జాగ్రతలు చేపట్టవలసిన చర్యలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్ హరికృష్ణ, జిల్లా అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, అబ్జర్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- యాజమాన్యానికి సమస్యలతో కూడిన వినతి**

**- ఐఎన్‌టీయూసీ నేతలు త్యాగరాజన్, రజాక**

రుద్రంపూర్, నవంబర్ 13 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి మైన్ లో ఐఎన్టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కొత్తగూడెం రీజియన్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొన్నారు. నాయకులు త్యాగరాజన్ , రజాక్ మాట్లాడుతూ... గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియా గెలుపుకు సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడు కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యంతో ప్రతి సమస్యపై చర్చిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలంగాణ



మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ కార్మికుల పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో గత ఆర్థిక సంవత్సరం సంబంధించిన లాభాల వాటా 33శాతం ఇప్పించడం జరిగిందని , అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సుదీర్ఘకాలంగా ఉద్యోగుల పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అనంతరం జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్ తో ఉద్యోగుల పలు సమస్యలు



పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. డి.జి.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , బట్టి విక్రమార్క , తీగల క్రాంతి కుమార్ , సీతారామరాజు , రిషి కుమార్ , పిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నవీన్, ఇతర ముఖ్య నాయకులు , మరియు డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## తరుణ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మంగీలాల్ నాయక్

జూలూరుపాడు, నవంబర్ 13 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని చింతల తండా గ్రామానికి చెందిన బానోత్ తరుణ్ అదే గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ గా పనిచేస్తున్నాడు. మంగళవారం రోజున ప్రమాదవశాత్తు తరుణ్ విద్యుత్ షాక్ తో మరణించగా ఈరోజు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్‌వారి స్వగృహానికి వెళ్లి తరుణ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలతో ఘన నివాళులర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తరుణ్ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని,ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. ఆయన వెంట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు గారు, మండల కాంగ్రెస్ నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సెక్యూరిటీగార్డుకు తోటి సిబ్బంది ఆర్థిక సాయం



రుద్రంపూర్, నవంబర్ 13 - ప్రభాతవార్త: కొత్తగా నియమితమైన జిఎం సెక్యూరిటీ గారైన అటువంటి చందా లక్ష్మీనారాయణ గారు ఈరోజు జిఎం ఆఫీస్ ను సందర్శించడం జరిగింది. తదనంతరం ఏరియా జిఎం సాలెం రాజు గారు ఘనంగా స్వాగతం పలుకుతూ సత్కరించడం జరిగింది. ప్రైవేట్ సెక్యూరిటీ గర్డ్ వల్ల 3 రోజుల పాపకి అనారోగ్య రీత్యా బాగోలేదు. ఆర్థికంగా వారికి సహాయం ఎ ఐ సింగరేణి గార్డ్స్, ప్రైవేట్ గార్డ్స్, సింగరేణి బాయ్స్, ఏజీఎం ఎఫ్అండ్ఏల సహకారంతో 43000 రూపాయలు ఏరియా జీఎం, జిఎం సెక్యూరిటీ, ఎస్‌వోటు జీఎం, పర్సనల్ డిపార్ట్మెంట్, ఎస్టేట్ డిపార్ట్మెంట్, జిఎం ఆఫీస్ ఆల్ హెచ్‌వోడీస్, ఎస్అండ్ పీసీ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, సీనియర్ గార్డ్స్ అయినటువంటి ఆర్కే త్రిపాటి, ఆర్ హనూక్ రాజ్, సీతారాం, జనార్ధన్, వాసిరెడ్డి సురేష్, ప్రైవేట్ సూపర్వైజర్లైనటువంటి సుంకరి శ్రీనివాస్, నూకరాజు, ఈశ్వర్ గార్డ్స్ మురళి, విజయరాజు, వీరి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## గణేష్ టెంపుల్‌లో అన్నదానం



కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ పరిధి విజయ విఘ్నేశ్వర దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం, పుర ప్రముఖులు కొదుమూరి శ్రీనివాసరావు ,శ్రీనివాసరావు, రాము, కేతేపల్లి కిషోర్, దార శ్రీను, బొద్దు.మహేష్, నాగా జయరాం, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల.వెంకట్ యాదవ్, సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్‌ని తగ్గించాలి

కొత్తగూడెం, నవంబర్ 13 - ప్రభాతవార్త: వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా ఇవ్వడానికి కృషి చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్‌ను తగ్గించాలని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం స్థానిక సింగరేణి గెస్ట్ హౌస్‌లో జిల్లాలోని ఎస్ఈ, డీఈ, ఏడీఈ, ఏఈ, ఏవోలతో సర్కిల్ సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్నకొత్త వ్యవసాయ మోటార్లు, బోర్ల విద్యుత్ కనెక్షన్లు, పనులు పూర్తి చేసి త్వరగాసర్వీసు ఇవ్వాలని, విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, డబుల్ ఫీడింగ్ పాయింట్లను గుర్తించి సరిచేయాలని అన్నారు. ఈ సమీక్షలో ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్లు మధుసూదన్, అశోక్, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, జీఎం మల్లికార్జున్, ఎస్ఈ నాగ పసాద్, మాధవరావు, మహేందర్, ఈఈలు అనీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# తక్షణ సాయంగా రూ.50 వేలు అందజేత

**- ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వద్ద ఆరు గంటల పాటు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

*జూలూరుపాడు, - ప్రభాతవార్త:*

జూలూరుపాడు మండలంలో చింతల తండ గ్రామపంచాయతీలో మంగళవారం జరిగిన విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించిన గ్రామపంచాయతీ కార్మికుడు (మల్టీపర్పస్ వర్కర్) బానోత్ వరుణ్ మరణించడం జరిగింది. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం మంగళవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొచ్చారు.



వీధి దీపాలు కోసం మరమ్మతులు చేస్తున్న సమయంలో స్తంభం పైనుండి విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించిన బాణోత్ తరుణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వ పరంగా రావలసిన ఎక్స్రేషియా, ఇన్సూరెన్స్, తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఏజే రమేష్ మాట్లాడుతూ... కరెంట్ షాక్ తో మరణించిన వరుణ్ కుటుంబానికి తక్షణమే 20 లక్షలు ప్రభుత్వం సంబంధిత అధికారులు ఇవ్వాలని, భార్యకు ఉద్యోగం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మరణించిన కార్మికుడు కుటుంబానికి 24 గంటలు గడిచినప్పటికీ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. అధికారులు స్పందించి, ఆసుపత్రి కి వచ్చి హామీలు వ్రాత పూర్వకంగా ఇచ్చే వరకు ధర్నా ను విరమించేది లేదని మార్చురీ వద్దే బైఠాయించారు. న్యాయం జరిగే వరకూ కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటామని, తరుణ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ధర్నా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఉదయం నుండి ఆరు గంటల పాటు ధర్నా కార్యక్రమం కొనసాగింది. వెంటనే అధికారులు వచ్చి చర్చలు జరిపి వారిని కుటుంబాన్ని తక్షణ సహాయం చేయాలని ప్రభుత్వం నుండి రావాల్సి న ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ నాయకులు నినాదాలు చేశారు. ఈ ధర్నాలో గ్రామ ప్రజలు కూడా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకి సంఘీభావం తెలుపుతూ ధర్నాను కొనసాగించడం వల్ల ఉత్కంఠ వాతావరణం నెలకొంది. సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధర్నా తో దిగివచ్చిన జూలూరుపాడు మండల అధికారులు ఎంపీఓ,



గ్రామ కార్యదర్శిలు, సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సిఐటియు నాయకుల మధ్య గ్రామ పెద్దల సహకారంతో చర్చలు జరిపి మరణించిన తరుణ్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఇన్సూరెన్స్ పది లక్షల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి ఐదు లక్షల రూపాయలు, అధికారుల నుండి మూడు లక్షల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, భార్యకు ఉద్యోగం ఇస్తామని వ్రాత పూర్వకంగా అధికారులు హామీతో సిఐటియు నాయకులు ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డి వీరన్న, భూక్యా రమేష్, లిక్కీ బాలరాజు, యాస నరేష్, ఈర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నవజన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీచర్లకు శిక్షణ

**- కిట్లను అందజేసిన డీఈవో వెంకటేశ్వర చారి**

*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:*

నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నేడు నవ జన్య సంయుక్తంగా నిర్వహిస్తున్న పాల్వంచ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సామాన్య, గణిత శాస్త్ర ప్రయోగ శిక్షణా కార్యక్రమం నేడు నవభారత్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి భద్రాద్రి కొత్తగూడెం యమ్. వెంకటేశ్వర చారి గారు ముఖ్యఅతిథిగా



విచ్చేశారు. పాల్వంచ మండలంలో 12 ఉన్నత పాఠశాలలో అనుభవ పూర్వకమైన అభ్యాసాలను (సామాన్య మరియు గణిత శాస్త్ర ప్రయోగాలను



) రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన జన్య ఫౌండేషన్ సహకారంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యమ్. వెంకటేశ్వర చారి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగించుకొని విద్యార్థిని, విద్యార్థులకు అనుభవపూర్వకమైన అభ్యాసాలను వివరించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలకి సామాన్య మరియు గణిత శాస్త్రముల ప్రయోగాలకు సంబంధించిన 300 కిట్లను అందజేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి నవ లిమిటెడ్ కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ఫౌండేషన్ మేనేజర్ జన్య ఫౌండేషన్ సురేందర్ గారు మాట్లాడుతూ తెలంగాణలో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనరల్ మేనేజర్ సి. ఎస్.ఆర్. యమ్. జి.యమ్. ప్రసాద్ మాట్లాడుతూ.. నవ లిమిటెడ్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అకాడమిక్ మానిటింగ్ అధికారి ఏ. నాగరాజు, జనరల్ మేనేజర్ ఆర్.పి కిరణ్, నవభారత్ ప్రిన్సిపల్ ఎన్. వి.ఎస్.రెడ్డి, నవభారత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.జ్యోతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## జెన్కో ఓఅండ్ఎంలో ప్రమోషన్ల కోసం వినతి



*పాల్వంచ టౌన్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

టీజీ జెన్కోలో పనిచేస్తున్న వారికి ప్రమోషన్ల కోసం ఐఎంఈ డిప్లొమా సర్టిఫికెట్ హోల్డర్ల పరిశీలన కోసం తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సీఎండీని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఢిల్లీ) నుండి డిప్లొమా హోల్డర్లు ఇక్కడ మీ దయతో కూడిన పరిశీలన, సాధన కోసం కొన్ని పంక్తులను సమర్పించామని అన్నారు. మనమందరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ముంబై) నుండి డిప్లొమా చదివామని, కొన్ని సంవత్సరాల క్రితం, ఐఎంఈ సర్టిఫికేట్ కలిగి ఉన్న మా సంస్థలో ఓఅండ్ఎం క్యాడర్లో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు ప్రమోషన్ల కోసం పరిగణించబడ్డారు. అయితే మా సంస్థ ఇటీవల ఎస్బీ బెటట్ , ఐఈఎన్హోయూ నుంచి డిప్లొమా పూర్తి చేసిన వారి కోసం పిలిచినట్లు తెలిసింది. మేము చాలా కాలంగా సంస్థలో నిజాయితీగా పని చేస్తున్నామని, మాకు అవకాశం కల్పించాలని కోరారు.

## బంజారా వేషధారణలో చిన్నారి

*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:*



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాల్వంచ నవభారత్ పబ్లిక్ స్కూల్లో బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో ఎల్‌కేజీ విభాగం నుంచి మీనా ఎస్విక బంజారా సంప్రదాయ దుస్తులతో అందరినీ మెప్పించడం జరిగింది. అంతరించిపోతున్న బంజారా వేషధారణతో చిన్నారి అందరితో శభాష్ అనిపించుకుంది.


## కామేపల్లి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపివో

*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పంచాయితీ అధికారి, డీఎల్పీవో, ఇతర మండల అధికారులు బుధవారం ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.స్వయంగా భోజనం చేసి మెనూ అమలును పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు.అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యారులు వాపోవడంతో వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని స్పష్టం చేశారు.మండల పరిధిలోని టేకులతండా గ్రామంలో ఈ నెల 15న పిసా గ్రామ సభ నిర్వహించనున్నారు.అట్టి సభకు కలెక్టర్ హాజరు కానుండటంతో జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత, డీఎల్పీవో రాంబాబు,ఎంపిడివో జి.రవీందర్,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డి,అధికారులు ఆ గ్రామాన్ని పరిశీలించారు.అనంతరం పలు గ్రామాలలో పర్యటించారు.మధ్యాహ్న సమయంలో కామేపల్లి హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదే సమయంలో ఆ పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఆ భోజనాన్ని రుచి చూసి అసంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధికారులను కోరారు.







# ఇసుక అక్రమ రవాణా పై ఖాకీ ఉక్కుపాదం ....!

## అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతున్న పోలీస్ బాస్...

*చింతకాని నవంబర్ 13 (ప్రభాత వార్త)...*

మూడు పూలు ఆరు కాయలుగా నిత్యం వందల ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అక్రమ ఇసుక సరఫరా పై "ఖాకీ "ఉక్కు పాదం మోపిందనడంలో సందేహం లేదనిపిస్తుంది మండలంలోని చిన్న మండవ ,తిమ్మినేనిపాలెం , మున్నేటికీ ఆనుకొని ఉన్న ప్రాంతాల నుండి ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తున్న సంగతి తెలిసిందే... దీనిపై కొందరు ఇసుక అక్రమంగా రవాణా జరుగుతుందని ఎంతోమంది అక్రమార్కులు విచ్చలవిడిగా దొంగతనంగా ఇసుకను తోడేళ్ల తోడేస్తున్నారని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న పరిస్థితులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఫిర్యాదు చేయటంతో దీన్ని సీరియస్ గా తీసుకున్న డిప్యూటీ సీఎం ఇసుక అక్రమాన్ని అరికట్టాలని ఎట్టి పరిస్థితుల్లో



అక్రమంగా ఇసుక తరలి పోవడానికి వీలు లేకుండా చేయాలని పోలీసువారికి ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే ...దీంతో స్పందించిన పోలీస్ బాస్ విరోచితంగా అక్రమార్కులపై చెలరేగిపోతున్నాడు మండలంలో ఎవ్వరు అక్రమంగా రవాణా చేసిన ఉపేక్షించేది లేదనే సంకేతాలు బలంగా తెలిసేలా వ్యవహరిస్తున్నారు ఈ మధ్యకాలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అనేక ఇసుక ట్రాక్టర్లను తనదైన శైలిలో చాకచక్యంగా పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి అట్టి ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపించిన పరిస్థితులు కూడా లేకపోలేదు అంతేకాకుండా ప్రతి రోజు చిన్న మండవ,సీతంపేట, నాగులవంచ తిమ్మినేని పాలెం, తిర్లాపురం, కొదమూర్ ,తదితర గ్రామాలలో మాఫ్టి లో పోలీస్ సిబ్బంది నీ పికిటింగ్ నిర్వహించి మాటు వేసి పట్టుకుంటున్నారు పోలీస్ బాస్ వ్యవహార శైలిపై అనుసరిస్తున్న విధానాలపై అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నయి ఈ సందర్భంలోనే పలువురు మేధావులు ,రాజకీయా ప్రముఖ వ్యక్తులు అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో శ్రమిస్తున్నపోలీస్ బాస్ పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు అంతేకాకుండా నిత్యం మాఫియా ఆగడాలపై ఎప్పటికప్పుడు తన సిబ్బందిని అలర్ట్ చేయడంలో ఎస్సై నాగుల మీరా సఫలీకృతం అయ్యారు అక్రమముగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారిపైన ఉపేక్షించేది లేదనీ అట్టి వారిపై పలు రకాల కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు ... ఏది ఏమైనా పోలీస్ బాస్ పనితీరుపై మండలం లో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి

# అమరుల త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగుదాం.

*.బోనకల్: ప్రభాతవార్త*

ప్రజా శ్రేయస్సు కొరకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరుల స్ఫూర్తితో ముందుకు నడవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలో ఆళ్లపాడు గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 100 సంవత్సరాల కాలంలో భారత దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎన్నో మార్పులను తెచ్చిందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో బానిస విముక్తి కొరకు సాయుధ పోరాటాన్ని నిర్వహించిన ఘనమైన చరిత్ర సిపిఐ పార్టీకే ఉందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన అప్పటి వరంగల్ జిల్లాలో భాగమైన



మధిర తాలూకాలో పార్టీకి ఇప్పటికీ ఆదరణ ఉందన్నారు. ఎందరో అమరులు వారి సర్వస్వాన్ని త్యాగం చేసి ఈ పార్టీ కొరకు ప్రాణాల సైతం ఆయన గుర్తు చేశారు. ఆళ్లపాడు గ్రామ అభివృద్ధిలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర చాలా కీలకమైంది అన్నారు. ఆలపాడు గ్రామానికి నలు దిక్కుల రోడ్లు వేయించిన ఘనత సిపిఐ పార్టీ దేని అన్నారు. తెలంగాణ సాయుధరైతంగా పోరాట కాలంలో ఎందరో వీరులను అందించిన గడ్డ ఈ ఆళ్లపడని ఆయన తెలిపారు. ఈ గ్రామంలో ప్రజా శ్రేయస్సు కొరకు బావులు తవ్వించటం , చెరువుల్ని కాపాడటం , పేదలకు భూమి పంచటం వంటి కార్యక్రమాలకు సిపిఐ శ్రీకారం చుట్టిందన్నారు. ప్రస్తుత యువత గత చరిత్రను తెలుసుకోవాలన్నరు. అమరుల త్యాగాల స్ఫూర్తిని తలుచుకుంటూ సిపిఐ బలోపేతానికి ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐమండల కార్యదర్శి యంగళ ఆనందరావు , ఆళ్లపాడు గ్రామ శాఖ కార్యదర్శి బెజవాడ నరేష్, సీనియర్ నాయకులు బుంగ నరసింహ, యూత్ నాయకులు బుంగ గోపి బుంగ సాయి , మల్లాది ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమ నిధులు విడుదల చేయాలి.

*(మధిర నవంబర్ 13 ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం రెండేళ్లుగా ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్ ఓరుగంటి శేషగిరిరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మధిర కోర్టు ప్రాంగణంలో ఈనెల 30 డిసెంబర్ 1 తేదీలలో హనుమకొండలో జరుప తలపెట్టిన ఐఎల్ రాష్ట్ర రెండవ మహాసభల పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా న్యాయవాదుల సంక్షేమానికి ఇచ్చే 100 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయడం లేదన్నారు. న్యాయవాదుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం 200 కోట్ల రూపాయలు విడుదల చేయాలన్నారు. సీనియర్ న్యాయవాదుల అర్హతను బట్టి జిల్లాలో కోర్టులు ఉన్న పట్టణాలలో 200 గజాల ఇళ్ల స్థలాన్ని మంజూరు చేయాలన్నారు. న్యాయ వాదుల హెల్త్ ఇన్సూరెన్స్ పదిలక్షలకు పెంచారని ప్రకటించి నప్పటికిని ఇప్పటివరకు అది అమలు కాలేదు అన్నారు. 2019 నుండి నూతనంగా ఎన్రోల్ అయినా న్యాయవాదులకు ఇప్పటివరకు హెల్త్ కార్డును మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. జూనియర్ న్యాయవాదులకు ప్రతినెల 5000 రూపాయల ఆసరా మూడు సంవ త్సరాల వరకు ఇవ్వాలన్నారు. నవంబర్ 30 , డిసెంబర్ 1 తేదీలలో హనుమకొండలో జరుగునున్న ఐఎల్ రెండవ రాష్ట్ర మహాసభలకు న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కొలికొండ శరత్ బాబు, ఉపాధ్యక్షులు తేలప్రోలు వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు తోటరామాంజనేయులు, న్యాయవాదులు నంబూరి జనార్ధన్, ధిరిశాలజగన్మోహన్రావు, కోట జ్ఞానేశ్, ఎం సతీష్, తూములూరి కృష్ణారావు, కే విజయ్ కుమార్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి పాఠశాలల క్రీడలు విజయవంతం

*ఎర్రుపాలెం, నవంబర్ 12, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మంగళవారం



నిర్వహించిన మండలస్థాయి పాఠశాలల క్రీడలు విజయవంతమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కబడ్డీ విభాగం బాలుర విభాగంలో మొదటి బహుమతి జడ్పీఎస్ఎస్ భీమవరం, ద్వితీయ శ్రీభాస్కర మెమోరియల్, మీనవోలు గెలుపొందారు. కబడ్డీ బాలికల విభాగంలో శ్రీభాస్కరా స్కూల్ మీనవోలు, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ ఎర్రుపాలెం, ఖోఖో బాలుర విభాగంలో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ భీమవరం, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ ఎర్రుపాలెం గెలుపొందారు. ఈ సందర్భంగా విజేతలకు మల్లు నందిని బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, రామారావు, తిరుపతిరెడ్డి, విశ్వేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, క్రీడల దాత యరమల పూర్ణచంద్రారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, మల్లెల లక్ష్మణ్‌రావు, జంగా పుల్లారెడ్డి, షేక్.ఇస్మాయిల్, శీలం అక్కిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, రాజీవ్‌గాంధీ, బాబూరావు, బాబూరావు, దేవరకొండ శ్రీను పాల్గొన్నారు.




**మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ**

## పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించాలి

*(మధిర, నవంబర్ 13 ప్రభాతవార్త)*

జాతీయస్థాయిలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో డిసెంబర్ 4న నిర్వహించనున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వే (నాస్ ) పరీక్షను విజయవంతం చేయాలని మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మధిర మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో నాస్ పరీక్ష పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే పోటీ పరీక్షలకు సమాయత్తం చేయాల్సిన బాధ్యత మనందరిదన్నారు. డిసెంబర్ 4న నిర్వహించబోయే నాస్ పరిక్షకు 3వ, 6వ, 9వ తరగతుల విద్యార్థులను వారికి కేటాయించిన సిలబస్ ప్రకారం ప్రత్యేక తర్ఫీదు అందిస్తూ, అవసరమైన సందర్భంలో అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ గతం కంటే మెరుగైన ఫలితాలు తీసుకుని రావాలని కోరారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పరీక్ష ప్రశ్నా పత్రంపై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ఇప్పటివరకు జరిగిన మూడు మోడల్ పరీక్షలలోని ఫలితాల ప్రకారం వారి సామర్థ్యాన్ని అంచనావేసి, ప్రత్యేక శిక్షణ ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. ప్రశ్నపత్రంలోని సమస్యల సరళిపై రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన జమీర్, శ్రీనివాస్ లు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మురళీమోహన్, హరిజనవాడ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయశ్రీ లతోపాటు మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు నాగేశ్వరరావు, ప్రభాకర్, బాబురావు, జయాకర్, స్వరూప లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*(మధిర ప్రభాతవార్త)*



గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి ప్రమాద స్థలంలోని మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి కృష్ణాపురం వద్ద జరిగింది. పోలీసులు వివరాల మేరకు కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపూడి సోమయ్య(32) మృతుడు మధిర నుండి కల్లూరుకు వెళుతున్న క్రమంలో వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయినట్లు తెలిసింది. కాగా ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై రక్తస్రావంతో ప్రమాద స్థలంలోనే సోమయ్య మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఏదనేది విచారణ చేస్తున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆమె తెలిపారు.

## హాస్పటల్ కోసం స్థల పరిశీలన

*ముదిగొండ:ముదిగొండ*

మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఆరు పడకల ఆసుపత్రి సరిపోకపోవడంతో గత కొన్ని రోజులుగా ప్రభుత్వానికి మండల ప్రజలు మరియు వైద్యాధికారులు చెప్పడంతో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చిది. బుధవారం రోజున 30 పడకల ఆసుపత్రి కోసం స్థలాన్ని పరిశీలించి సర్వే నిర్వహించిన అధికారులు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్, వైద్య అధికారిని అరుణాదేవి, ఆర్య ప్రసన్నకుమార్, సర్వేయర్ ఉమా మహేష్, మాజీ జెడ్పిటిసి మందారపు నాగేశ్వరరావు, గ్రామస్తులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెంలో ఉద్యోగాల భర్తీ కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, కార్యదర్శి భానుమతి ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో కమ్ టైపిస్టు 1, టైపిస్టు కం అసిస్టెంట్ 1, రికార్డు అసిస్టెంట్ 1 పోస్టులకు అర్హత ఉన్న వారు ఈ నెల 22వ తేదీలోగా రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లాకోర్టు కాంప్లెక్స్‌కు చిరునామాకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గ్రూప్3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**ఖమ్మం, నవంబర్13, ప్రభాత వార్త:**

నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్



చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 27984 మంది గ్రూప్3 పరీక్షలు వ్రాయనున్నారని, 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకను ఆపే అధికారే లేరా?

**మండల ప్రజలు ఆరోపణలు నెల నెలా**

**లక్షలు వసూళ్లు చేస్తున్న అధికారులు?**

**వాగులో గుట్టలు గుట్టలుగా ఇసుక కుప్పలు**

**రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా**

**అక్రమ ఇసుకను అరికట్టాలని డిమాండ్ చేస్తున్న మండల ప్రజలు**



**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలంలో అక్రమ ఇసుకను ఆపే అధికారే లేరా.. అనే ప్రశ్నకు మండల ప్రజలు సమాధానం... ఉన్నారు కానీ వారు మూడుపూల మత్తులో మునిగి తేలాడుతున్నారు అంటూ వారు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. ఇసుక మాఫియా మండలంలో సిండికేట్ గా మారి నెల నెల లక్షలలో అధికారులకు వసూలు చేసి మరి నేరుగా కార్యాలయాలకు వెళ్లే ఇచ్చేస్తూ పట్టపగలే అక్రమ ఇసుక రవాణా చేస్తూ మాఫియా సైతం లక్షల ఘటిస్తున్నారు. వివరాల్లోనికి వెళ్తే. చంద్రుగొండ మండలం లో అక్రమ ఇసుక దందాను ఆపే అధికారులే . మామూళ్ల మత్తులో వారే మాఫియాకు అండగా ఉన్నట్లు అందరికీ తెలిసిన విషయమే. ఇకపోతే . మండలంలో రేపల్లెవాడ. తుంగారం. సత్యనారాయ ణపురం. గానుగపాడు. తిప్పనపల్లి. మరి ముఖ్యంగా మండల ప్రధాన కేంద్రంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయినది పట్ట పగులే స్థానిక పోలీస్ స్టేషన్ ముందు నుండి అది పోలీసుల ముందే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కూడా పట్టించుకోవడం లేదు అంటే మాఫియాకు. ఎవరు..... సహకరిస్తున్నారు చెప్పనక్కర్లేదు అనుకుంటా. అక్రమ ఇసుక రవాణాను. అరికట్టవలసిన అధికారులే మాఫియాకు అండదండలు ఉన్నాయి. కాబట్టే మండలంలో అక్రమ ఇసుకను . ఆపే అధికారులే లేరు అని మండల ప్రజలు బహిరంగంగానే ఆరుపిస్తున్నారు. మండల కేంద్రంలోని మొత్తం. అక్రమ ఇసుక రవాణా చేసే టాక్టర్లు సుమారు 10 నుండి 20 పైగా ఉన్నట్లు సమాచారం వీరు ప్రతినెల ఒక్కో ట్రాక్టరుకు 10 నుండి 12 వేల రూపాయలు చొప్పున అధికారులకు ముట్టజపుతున్నట్లు మండల ప్రజలు బహిరంగ గా నే చర్చించుకుంటున్నారు .అధికారులు మాఫియాకు అనుకూలంగా ఉండడంతో సీతయ్ గూడెం వాగులో పట్టపగలే మాఫియా లు కూలీలతో ఇసుకను తోడేసి గుట్టలు గుట్టలుగా కుప్పలు పోసి. రాత్రి వేళలో రవాణా చేస్తున్నారు అప్పుడు అప్పుడు ట్రాన్స్పోర్ట్స్ అధికారులు అక్రమ ఇసుక రవాణా పై దాడులు చేస్తుంటే. మాఫియా మరొక అడుగు ముందు కేసి . ట్రాన్స్పోర్ట్స్ ను సైతం. వారి గుప్పిట్లో పెట్టుకున్నారు అంటే మండలంలో ఎంత ఇసుక మాఫియా జరుగుతుందో ఊహించిన అక్కర్లేదు. అస్సలు ఈ అక్రమ ఇసుకను అరికట్టవలసిన అధికారులు ఎవరు.... మొదటగా రెవిన్యూ రెండవదిగా పోలీస్ ఇద్దరు అధికారులు ఉన్నారు అంటే ఇద్దరికీ ముడు పులు అందుతున్నాయా... లేక ఒక్కరికే అందుతున్నాయా..ఒక్కరికే మియా మియా లు అందితే మిగిలి న ఆ. అధికారి అక్రమ ఇసుక రవాణా పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.. అంటే ఇద్దరు కు అందవలసిన మియా మీయాలు అందుతు న్నాయి అనే మండల ప్రజ లుకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అనుకుంటా. ఇప్పటికైనా . జిల్లా ఉన్నత అధికారులు. ఇసుక మాఫియా కు అండదండలుగా ఉన్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుచున్నారు

## ప్రియుడే హంతకుడు..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండాకు చెందిన భానోత్ వీరభద్రం అనే వ్యక్తికి కొత్తగూడెం ఓ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు స్వాతి అని మహిళలతో పరిచయ ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధంగా మారింది. స్వాతి తో పరిచయానికి ముందే వీరభద్రంకు మాచినేనిపేట తండాకు చెందిన నందినితో వివాహం జరిగింది. ఇటీవల జరుగుతున్న ఆర్థిక లావాదేవీల కారణంగా ప్రియురాలు స్వాతిని అడ్డు తొలగించుకోవాలని ఉద్దేశంతో మూడు రోజుల క్రితం ప్రియురాలు స్వాతిని ప్రియుడు బానోతు వీరభద్రం హత్య చేసి తల్లి సహాయంతో తన పత్తి చేనులో పూడ్చిపెట్టాడు ఈ విషయం ఆ నోట ఈ నోటా పోలీసుల



వరకు చేరింది వీరభద్రాన్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో విషయాన్ని ఒప్పుకున్నాడు హత్యకు పాల్పడిన వీరభద్రం ను వెంటబెట్టుకొని పూడ్చిపెట్టిన స్థలము వద్దకు వెళ్లి తాసిల్దార్ స్వాతి బిందు సమక్షంలో శవాన్ని వెలికి తీశారు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో సీఐ ఇంద్రసేనారెడ్డి విచారణ చేపట్టారు.



## పోలీసులకు సమాచారం ఇవ్వండి

**నగర ఏసిపి రమణమూర్తి**

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 13 ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలోని పత్తి మార్కెట్లో ఎలాంటి సమస్యలు తలెత్తిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని నగర అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వి రమణమూర్తి కోరారు బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాటామంతి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు రైతులు వ్యాపారాలతో సఖ్యతగా మెలిగి ఎలాంటి సమస్యలు రాకుండా క్రయవిక్రయాల్లో అప్రమత్తంగా ఉండాలని ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సిఐ దోమల రమేష్ పాల్గొన్నారు

## పటిష్ట బందోబస్తు,,

**కమిషనర్ సునీల్ దత్**

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 13 ప్రభాతవార్త :**



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 17 18 తేదీల్లో జరగనున్న గ్రూప్ త్రీ పరీక్షా కేంద్రాల వద్ద పక్కా వ్యూహం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు బుధవారం ఈ మేరకు కమిషనరేట్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలులో ఉంటున్నాడు పేర్కొన్నారు భారతీయ నాగరిక సురక్ష సంహిత అమలులో భాగంగా పక్కా నిగా ఉంటుందని వివరించారు పరీక్షలు జరిగే 87 కేంద్రాల వద్ద 17 18 తేదీల్లో ఉదయం 6 నుంచి సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురు మించి గుంపులు గుంపులుగా ఉండరాదు అని వివరించారు ఈ సందర్భంగా ఎలాంటి సభలుసమావేశాలు ప్రదర్శనలు మైకులు డీజేలతో ఊరేగింపులు ధర్నాలో ప్రచారాలు నిర్వహించరాదని హెచ్చరించారు పరీక్ష సమయాల్లో పరిసరాల్లో ఇంటర్నెట్ సెంటర్లు జిరాక్స్ షాపులు స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని కోరారు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటారన్నారు ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించా లన్నారు పరీక్షలు జరిగే తేదీల్లో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ పార్టీలను నియమించామన్నారు ఎవరైనా నిబంధన లు నిఘాను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

## గణపతి ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళమిచ్చిన కొప్పుల చంద్రశేఖర్

**ఖమ్మం కల్చరల్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

రామన్నపేటలోని మారుతీ నగర్‌లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ.50వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ.50వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్, సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తా

### శాంతి భద్రతలు తలెత్తకుండా రైతులకు భరోసా పోలీస్ కమిషనర్ సునీల్ దత్



క్రైమ్ ఖమ్మం నవంబర్ 13 ప్రభాతవార్త: జిల్లావ్యాప్తంగా ఎలాంటి సమాచారం లేకుండా ముందస్తుగా సీసీఐ కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తానని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు పత్తి ట్రాన్స్పోర్ట్ బిల్లుల తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు ఈ సందర్భంగా సునీల్ దత్తు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోలు చేస్తున్న పత్తి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మత ద్వారా పత్తి కొనుగోలు చేస్తూ రైతులకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు త్యామశాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధన ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియను కొనసాగించాలని కోరారు ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు వివిధ జిన్నింగ్ ఇండస్ట్రీ మిల్లల్లో ఏర్పాటు చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం రైతులతో ముఖాముఖి చర్చించారు ఈ సందర్భంగా రైతులతో ముబావంగా మాట్లాడిన కమిషనర్ వారి ముఖాల్లో ఆనంద వ్యక్తం చేస్తూ రైతులు హర్షం వెలిబుచ్చారు త్వరలో మరిన్ని సీసీ కేంద్రాలను సందర్శించినట్లు కమిషనర్ తెలిపారు కొనుగోలు కేంద్రానికి వచ్చిన వాహనాల్లోని పచ్చని సైతం పరిశీలించిన అనంతరం మిషన్ ద్వారా తేమ మ శాతాన్ని గుర్తించారు రైతు లను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దని సామరస్య ధోరణిలో వ్యాపారాలు చేసుకోవాలని కమిషనర్ సూచనలు చేశారు




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

ఖమ్మం నవంబర్ 13, ప్రభాతవార్త: ఖమ్మంలోని మామిళ్ళగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ కళావతి భాయి బుధవారం తనిఖీ చేశారు . హెల్త్ సెంటర్ లో ఆరోగ్య సేవలను, ఫార్మసీ, ల్యాబ్ , వాక్సిన్ లను పరిశీలించి, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యం వహించరాదనీ అలాగే రోగులను ఆప్యాయత తో చూసి సరైన పరీక్షలు, చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా మాతా శిశు సంక్షేమం, అసంక్రమణ వ్యాధులు నియంత్రించే కార్యక్రమం, చిన్న పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాల సేవలు ప్రజలకు అందించాలని, అందించిన సేవలను ఎప్పటికప్పుడు బీలీలీ లో అప్ డేట్ చేయాలని సూచించారు. తదనంతరం ఎదులాపురం హెల్త్ సబ్ సెంటర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఇమ్మ్యూనైజషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు, వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ చూసారు. అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న డైట్ ను పరిశీలించి, పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వారికీ అందిస్తున్న డైట్, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం గురించి స్థానిక తివిలీ సహకారం తీసుకొని సేవలు అందించే క్రమంలో సహకారన్ని అందించాలని చెప్పారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన సీఎంఓ స్పెషల్ ఆఫీసర్

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 13, ప్రభాత వార్త:- ఖమ్మం కార్పొరేషన్‌లో జరుగుతున్న కుటుంబ సర్వేను సిఎంఓ స్పెషల్ ఆఫీసర్ రవికాంత్ శుక్రవారం 11వ డివిజన్ న్యూవిజన్ స్కూల్ ప్రాంతంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను, విలేకరులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే సక్రమంగా జరిగేటట్లు ముందు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. సర్వేపై ప్రజల అనుమానాలను నివృత్తి చేసి 100 సర్వే పూర్తి అయ్యేటట్లు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

## అనాధ శవాలకు అన్నీ తానైన అన్నం శ్రీనివాస్

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 13, ప్రభాత వార్త: ఎందరో మతిస్థిమితం లేని అనాధలను చేరదీసి తాను అండగా ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తున్న వ్యక్తి అన్నం అన్నం శ్రీనివాస్. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి ఉంటూ అనాధలకు సేవ చేసే దృక్పదాన్ని అలవర్చుకున్నట్లు అన్నం శ్రీనివాస్ ప్రభాత వార్తకు తెలిపారు. చిన్నప్పటినుండి సేవా కార్యక్రమాలు అలవర్చుకున్నట్లు పేర్కొన్నారు. తమ బంధువులు, తోటి స్నేహితులు సైతం ఆనాడు అనాధలం చేరదీస్తూ. స్నానాలు చేయడం, గాయాలకు ప్రథమ శిక్ష చేయడం వంటివి చూసి తనను అసహ్యించుకునే వారని అన్నారు. ఈనాడు 150 మంది అనాధలకు ఆశ్రయము కల్పిస్తూ ఎందరో దాతలు సహకారంతో ముందుకెళ్తున్న తనని చూసి ఆనాడు అసహ్యించుకున్న వారే నేడు స్వాగతించడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ప్రభాత వార్త కు తెలిపారు. కరోనా సమయంలో అందరూ ఉండి శవాన్ని తాకవి సమయంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనాధ సేవలతో పాటు, అందరూ ఉండి, దహన సంస్కారాలు లేనివారికి ఖననం చేసిన మహోన్నత వ్యక్తి అన్నం శ్రీనివాస్.



– అనాధ శవాలకు అన్ని తానైనా అన్నం....

ఎవరూ లేని ఎందరో అనాధలకు ఆశ్రయం కల్పించడమే కాకుండా, గుర్తు తెలియని వ్యక్తులు మరణించినప్పుడు వారి శవాలను భద్రపరిచి ఆచూకీ తెలిసిన తర్వాత వారిని శవాలను కుటుంబీకులకు అప్పజెప్పడం ఆయన నైజం. బుధవారం ఖమ్మం రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం మొదటి ప్లాట్ఫామ్ వద్ద బెంచ్ మీద పడుకుని అలాగే చనిపోయాడు అతని వద్ద ఇలాంటి ఆధారాలు లేవు, జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ క్రరి శ్రీనివాసరావు సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘటన స్థలానికి చేరుకొని రైల్వే పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని మార్చురీకి తరలించి భద్రపరిచారు. ఇలాంటి అనాధలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరి దీంట్లో దొరకదని అన్నం పేర్కొంటున్నారు.

## విశ్రాంత పోలీసులు తరచూ స్నేహితుల్ని కలవండి

క్రైమ్ ఖమ్మం నవంబర్ 13 ప్రభాతవార్త :



విశ్రాంత పోలీసులు తరచు స్నేహితులను కలిసి ఖాళీ సమయంలో ఏదైనా వ్యాపకం పెట్టుకోవాలని ప్రముఖవైద్యులు డాక్టర్ పేర్ల అర్సతేజ్ సూచించారు నగరంలోని స్తంభాద్రి హాస్పిటల్లో విశ్రాంత పోలీసులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు గుండె వైద్య పరీక్షలు నిర్వహించి గుండె బలంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు ఉద్యోగ విరమణ అనంతరం ప్రతి ఒక్కరు నడక సాధన తో పాటు నడవలేని వారు యోగా చేస్తే మంచిదని హీతవు పలికారు కనీసం ఏడు గంటల పాటు నిద్ర ఆవశ్యకతను వివరిస్తూ పెరుగుతున్న వయసు రీత్యా జాగర్తలు ఊహించాలని కోరారు అనంతరం ఉచిత సర్వీస్ సేవలందించిన డాక్టర్ హర్ష తేజను అభినందించారు విప్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఆర్ రాధాకృష్ణమూర్తి కార్యదర్శి ఆర్ వెంకటనారాయణ సంఘ నాయకులు కే సంజీవరావు కే ప్రసాద్ రావు ఎన్ వి జి కే ప్రసాద్ ఎన్ కృష్ణ పోలీసు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు 3 రోజులు సెలవులు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డుల కు ఈనెల 15 తేదీ నుంచి 17వ తేదీ వరకు వరసగా సెలవులు వచ్చాయి . దీంతో 15వ తేదీ లావాదేవీలు నిలిచిపోయి తిరిగి 18వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని మార్కెట్ , ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ శ్రావణ శుక్రవారం వస్తుండగా శనివారం ఆదివారం రెండు రోజులు సెలవులు ఉండటంతో శుక్రవారం నుండి 17వ తేదీ వరకు వరుసగా సెలవులు వచ్చాయని ఆయన తెలిపారు. మార్కెట్కు తమ ఉత్పత్తులను తీసుకువచ్చి రైతులు ఈ అంశాన్ని గమనించాలని ఆయన సూచించారు.

## 19వ డివిజన్‌లో కుటుంబ సమగ్ర సర్వేను ప్రారంభించిన కార్పొరేటర్

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 13, ప్రభాతవార్త:- ఖమ్మం నగరంలోని 19వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సర్వేలో అంగన్వాడీ టీచర్స్ ఎస్.జ్యోతి, డి.లలిత కుమారి, ఆర్పీలు టి.అరుంధతి, ఆర్.కళ్యాణి, కృష్ణవేణి మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు 19వ డివిజన్ అల్లిపురం మెయిన్ రోడ్డు మీద గ్రానైట్ డస్టు పడటం వలన గాలికి కళ్ళల్లోకి డస్ట్ వెళ్లి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ వాటర్ ట్యాంకర్ సాయంతో



నీళ్ల జల్లించి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ జవాన్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ మిడ్ డే మీల్స్ అభినందనీయం

-విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

-మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:





మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వం జూనియర్ కాలేజ్ నందు లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు వారు ఏర్పాటు చేసిన మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చదువుకునేందుకు వచ్చే నిరుపేద విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించడం ఆదర్శనీయమని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి వసతులు కల్పించేందుకు స్కూల్స్, కాలేజీల అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించిందని, ఇప్పటికే సరి కొత్త విద్యా విధానాల కోసం రాష్ట్ర క్యాబినెట్ కూడ నిర్ణయం తీసుకుందన్నారు. ఈకార్యక్రమంలో మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్యప్రకాశ్, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, సెక్రటరీ మీరా హుస్సేన్, భుక్యా ప్రసాద్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, అడబాల నాగేశ్వరరావు, కాంతాచారి, బి. సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, కాలేజ్ లెక్చరర్లు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

-మణుగూరు పట్టణంలో మోటర్‌సైకిల్ ర్యాలీ

- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:



నేడు మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. తొలుత మణుగూరు పట్టణంలోని తెలంగాణ భవన్ నుంచి సురక్షా బస్టాండ్ వరకు అక్కడ నుంచి సాయిబాబా టెంపుల్ వరకు అక్కడ నుంచి పద్మశాలి భవన్ వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ నందు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో భాగంగా తెలంగాణ తల్లి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కొమరం భీం, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలవేసి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యచరణ, అధికార కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజలను పర్చుతూ అలుపెరుగని పోరాటం, పార్టీ అనుబంధ సంఘాలు, గ్రామ కమిటీల ఏర్పాటు, స్థానిక సంస్థల ఎన్నికల ఎజెండా తదితర అంశాలపైన సమావేశంలో చర్చ జరుగనున్నట్లు ఆయన తెలిపారు.

## పప్పుల జాన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:



మణుగూరు మండల పీవీకాలనీలో బుధవారం మాజీ సింగరేణి ఉద్యోగి, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పుల జాన్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం పరామర్శించారు. ఇటీవల పప్పుల జాన్ కూతురు ఇందుప్రియ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే పాయం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్‌రెడ్డి, గౌస్‌పాషా, రహీంపాషా తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో బీసీల ఐక్య వేదిక సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:

మణుగూరు మండల కేంద్రంలో బుధవారం బీసీల ఐక్యవేదిక సదస్సును నిర్వహించారు. అందరూ కలిసి తమ హక్కుల కోసం పోరాడుదామని, అన్నింటా బీసీల సత్తా చాటుదామని పిలుపు నిచ్చారు. అనంతరం నూతన అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన బీసీల ఐక్య వేదిక కన్వీనర్‌గా వీరంకి వెంకట్రావుగౌడ్, కో కన్వీనర్లుగా శ్రీరాముల పెద్దులు, నాగారపు సతీష్‌తో పాటు 20 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. డాక్టర్ దుస్సా సమ్మయ్య, వలసాల వెంకటరామారావు, జి. వెంకటేశ్వర్లు, సోమేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వైద్య పరీక్షలు

కరకగూడెం, ప్రభాతవార్త



మండల పరిధిలోని చిరుమళ్ళ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కరకగూడెం ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ కారం మధు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 42 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశారు. సిహెచ్ఓ కృష్ణయ్య, ఎంపి హెచ్ఎ కృష్ణ, రమాదేవి, ఆశ కార్యకర్తలు గణపతమ్మ, జయ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై దాడి బిఆర్ఎస్ గుండాల పనే

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల

ప్రభాతవార్త పినపాక, నవంబర్,13.



వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్,అధికారులపై జరిగిన దాడి వెనుక బిఆర్ఎస్ అరాచక శక్తుల హస్తం వుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు.ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోషల్ మీడియా సాక్షిగా చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ని ప్రజలు ఓడించిన ఆ నాయకులకు బుద్ధి రాలేదు అన్నారు. రాజకీయాలలో ఉన్న వాళ్ళు హుందాగా మాట్లాడాలన్నారు. నాడు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా రేగా కాంతారావు జిల్లాలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవనివ్వనని ప్రగల్భాలు పలికిన ఆయన సీటు నే 35 వేల మెజారిటీతో గెలిచిన ఘనత స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ అని మర్చిపోవొద్దు అని గుర్తు చేశారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు చేసిన శభాదాలు ఎమయ్యాయి అని అన్నారు.ఇకనైనా గౌరవప్రద రాజకీయాలు చేయాలని సూచించారు. వికారాబాద్ లో బిఆర్ ఎస్ పార్టీ ప్రేరేపించిన వారి అనుచరుల ముసుగులో ఉన్న గూండాలను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.మాజీ వైస్ ఎంపిపీ కంది సుబ్బారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి,బండారు సాంబశివరావు, స్వాతంత్ర రెడ్డి, పాయం అప్పారావు, పాడి హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

అశ్వాపురం, నవంబర్ 13, ప్రభాతవార్త.



మాదకద్రవ్యాల వినియోగ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల,యువత బాధ్యతాయుత సహకారం ఎంతో అవసరం అని,మాదక ద్రవ్యాల వ్యాప్తిని నిర్మూలించి భావితరాలకు డ్రగ్స్ రహిత సమాజాన్ని అందించాలని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో పటిష్టంగా యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని.అదేవిధంగా పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడం వలన వ్యక్తి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఎక్కువ ఉంటుందని,మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. డ్రగ్స్ పదార్థాల అమ్మకం,వినియోగం,వ్యాప్తిని అరికట్టే నేపథ్యంలో యువత తమకు సమాచారం ఇస్తే డ్రగ్స్ ను కంట్రోల్ చేసి మంచి సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. అనంతరం కళాశాల నుండి అశ్వాపురం ప్రధాన కూడలి వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పాఠశాలలో, కళాశాలల్లో విద్యార్థులకు,యువతకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మణుగూరులో వాలీబాల్ పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:



మణుగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో బుధవారం భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా వనవాసి కల్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను మణుగూరు డిప్యూటీ తహసీల్దార్ ఎస్. కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుంజా నర్సింహారావు, రామారావు, కుంజా రామకృష్ణ, మధుసుదన్, భిక్షపతి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.వెయ్యికోట్లతో ఆటో సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యికోట్లతో ఆటో సంక్షేమబోర్డును ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కొత్తబస్టాండ్ ఆటో అడ్డావద్ద ఇల్లెందు నియోజకవర్గ టి ఆటో జేఏసీ సమావేశం సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.8వేలు ఉన్న ఇన్సురెన్స్ను రూ.వెయ్యికి తగ్గించాలని అన్నారు. చనిపోయిన ఆటోడ్రైవర్లకు తక్షణమే రూ.25లక్షలు చెల్లించాలని ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చనిపోయిన ఆటోడ్రైవర్ కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపాలని అన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని ఆటోడ్రైవర్ల జీవితాలలో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు నియోజకవర్గ 8మెన్ కమిటీ కుంట నావాబ్, కొండపల్లి మదారమ్మ, టీఏడీయూ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సముద్రాల తిరుమలరావు, మడ్డి మల్లేష్, ఎస్కే.సలీం, గుడివాడ చిన్నయ్య, బల్లెం కిషోర్, తాండ్ర విజయ్లను నియమించినట్లు తెలిపారు.

## పశువైద్య శిబిరం విజయవంతం

**కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:**



కెప్టెన్ బంజర గ్రామంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చూడు కట్టని, ఎదకు రాని, గర్బకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స నిర్వహించి అవసరమైన మందులు రైతులకు పంపిణీ చేశారుఅనంతరం రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ శిబిరంలో ముచ్చర్ల డాక్టర్ గోపికృష్ణ, గోపాలమిత్ర సూపర్వైజర్ నర్సింహారావు, గోపాలమిత్రలు జాన్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు ఘన సన్మానం



**కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామం నుండి పిప్పళ్ళ శ్రీను గురుస్వామి, అంగడాల వెంకటేశ్వర్లు స్వామి తాళ్ళగూడెం గ్రామం నుండిశ్రీశైలం వరకు సైకిల్ యాత్ర నిర్వహించి విజయవంతంగా తిరిగి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామంలోని అయ్యప్ప దీక్ష స్వాములు వారికి బుధవారం ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి శాలువాతో ఘనంగా సత్కరించారు. సైకిల్ యాత్ర ద్వారా శ్రీశైలం వెళ్ళి స్వామి వారిని దర్శనం చేసుకొని తిరిగి స్వగ్రామానికి రావడం ఎంతో ఆధ్యాత్మికతను సంతరించుకుందని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## 15న టేకులతండాలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ప్రత్యేక సమావేశం

**కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:**

టేకులతండాలో ఈ నెల 15న ఉదయం 8గంటలకు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో జరిగే ధర్తీ ఆభాజన్ జాతీయ గ్రామ్ పుట్కర్స్ అభియాన్ సమావేశంను విజయవంతం చేయాలని డీపీవో ఆశలత, డీఎల్పీవో రాంబాబు, ఎంపీటీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్రెడ్డి బుధవారం కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో సన్నాహక సమావేశం నిర్వహించి సమావేశ స్థలంను పరిశీలించారు.

## వచ్చే ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించాలి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు నూతన ఉపరితలగని బొగ్గు ఉత్పత్తిని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించాలని అందుకు సంబందించిన పనులను వేగవంతం చేయాలని డైరెక్టర్(పిపి)జి.వెంకటేశ్వర్రెడ్డి ఏరియా అధికారులకు దిశానిర్దేశం చేశారు. బుదవారం ఇల్లెందు ఏరియాలో పర్యటించి డైరెక్టర్ నూతన ఓసీకి సంబందించి మొదటి దశ అనుమతులు వచ్చేన నేపథ్యంలో తదుపరి అనుమతులకు సంబందించి తీసుకోవాల్సిన విషయాలపై ఏరియా జీఎంతో పాటు అదికారులకు సలహాలు, సూచనలను అందించారు. తుది అనుమతులు వస్తే వెంటనే బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించాలని అందుకు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం డైరెక్టర్ను ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజ్కుమార్, డిప్యూటీజనరల్ సెక్రటరీ కె.సారయ్య బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యలపై చర్చించారు. స్పందించిన డైరెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్, ఓయస్డీ వి.కృష్ణయ్య, యస్వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్)మోహన్రావు, ఎస్టేట్ అధికారి శివకుమార్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**గుండాల, ప్రభాతవార్త:**



కరెంట్ షాక్తో మృతి చెందిన పాంచాయతీ కార్మికుడు తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తౌడిశెట్టి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేకు బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మృతి చెందిన తరుణ్ కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే మల్టీపర్పస్ వర్కర్లుకు ఇష్టం వచ్చిన విధంగా పనులు చెప్పటం వల్ల కరెంటు స్తంబానికి బల్బు అమర్చే క్రమంలో చెట్టు కొమ్మను నరుకుతూ కరెంట్ షాక్ తగలటంతో ప్రమాదవాశాత్తు తరుణ్ చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన తరుణ్ కుటుంబానికి గ్రామపంచాయతీ వర్కర్స్ కి చెల్లిస్తున్న పదిలోల ఇన్సురెన్స్తోపాటు రూ.25 లక్షల రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు మేలు చేసేందుకు కృషి చేకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. తక్షణమే చనిపోయిన కార్మికుడు తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని లేని పక్షంలో ఆందోళడుతామని అన్నారు.

## కార్గో పోర్టర్స్ సమస్యల పరిష్కారానికి కృషి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆర్టీసీ పోర్టర్స్ యూనియన్ 2వ రోజు తెలంగాణ రాష్ట్ర పర్యటనలో బాగంగా బుధవారం ఇల్లెందులో పర్యటించారు. ఈ మేరకు బస్టాండులోని కార్గో పార్శిల్స్, లాజిస్టిక్స్లో పనిచేస్తున్న పోర్టర్స్ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ 24గంటలు కార్గో సేవలను అందిస్తున్న పోర్టర్స్కు చాలీచాలని రేట్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్గోలో పనిచేస్తున్న పోర్టర్స్ సమస్యలను తెలుసుకుని ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అడహక్ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కె.మారుతి, జె.భాస్కర్, ఆర్.శ్రీనివాస్రావు, ఏ.ఎల్లయ్య, టి.రాంబాబు పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అనారోగ్యంతో నాయకుల మృతి ఉద్యమాలకు తీరనిలోటు



**గుండాల, ప్రభాతవార్త:**

విప్లవోద్యమాలను ముందుండి నడిపించే నాయకులు అనారోగ్యంతో మృతి చెందడం వల్ల ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు కొమరం సీతారాములు, ఆదివాసీ ట్రైబల్ ఫోరం (ఏఐటీఎఫ్)జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అన్నారు. బుధవారం బ్రెయిన్స్ట్రోక్తో మృతి చెందిన ఈసం పాపారావు అలియాస్ కోటన్న భౌతికకాయాన్ని స్వగ్రామం దేవలగూడంలో సందర్శించి నివాలులు అర్పించారు. ఈ మేరకు కోటన్న భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోటన్న కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపడంతో పాటుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి ప్రగాఢసానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడుతూ కోటన్న 10 సంవత్సరాలు అజ్ఞాత దళంలో పనిచేసి దళసభ్యుని స్థాయి నుంచి దళకమాండర్ వరకు ఎదిగాడని అన్నారు. ప్రజా సమస్యలపై ఆయన అలుపెరగని పోరాటాలు చేశారని ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. కోటన్నకు బ్రెయిన్స్ట్రోక్ రావడం మరణించడం నమ్మలేకపోతున్నామని అన్నారు. కోటన్న ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల కార్యదర్శి ఆరెం సురేశ్, జిల్లా నాయకులు యాకన్న, పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, ఈసం మంగన్న, పెండెకట్ల పెంటన్న, పూనెం పొట్టయ్య, పాయం ఎల్లన్న, బూక్య వెంకన్న, బానోతులాలు, ఎస్కే అజ్గర్, మోకాళ్ళ ప్రసాద్, వాగబోయిన బుచ్చయ్య, ఎట్టి గాదెయ్య, పూణెం మల్లేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు పురపాలకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీయూసీఐ అనుబంద తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్.యాకూబ్షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్కు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రంరూపంలో అందించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన మేడే కానుక, పీఆర్స్, పీఎఫ్ తదితర సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వీటి పరిష్కారం కాక కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే కార్మికుల సమ్యలను పరిష్కారించాలని కార్మికుల ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుల సీహెచ్ కుమార్, బ్రాంచి నాయకులు ఉమా, ఎల్లాబాయ్, సీహెచ్ దుర్గ, బోయపోతుల వెంకన్న, దొరపల్లి వీరస్వామి, కూతాడి పద్మ, ఎం రాజు, వరలక్ష్మి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య నిర్మూలన ర్యాలీ

*దమ్మ పేట ఏజెన్సీ నవంబర్ 13:*



పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులతో మాదక ద్రవ్య నిర్మూలన కార్యక్రమాన్ని దమ్మ పేట పోలీస్ వారి ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పాల్వంచ, డి.ఎస్.పి సూచనల మేరకు అశ్వరావుపేట సిఐ ఆధ్వర్యంలో దమ్మ పేటలో మాదకద్రవ్య నిర్మూలన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ,బాలస్వామి, కానిస్టేబుల్స్ నాగముత్యం, రాజులు, నరసింహారావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మలుపులు.... ప్రమాద ఘటికలు

*దమ్మ పేట ,ఏజెన్సీ, నవంబర్ : 13:*



మండల కేంద్రం నుండి మల్కారం గ్రామం వరకు ఆర్ అండ్ బి రోడ్డు ప్రమాదకరంగా మారింది. అసలే మలుపుల రోడ్డు దానికి తోడు రోడ్డు కు రెండువైపులా వర్షానికి కోతకు గురయ్యాయి. దీనితో వాహనదారులు ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సిందే. గతంలో నల్ల కుంట గ్రామం వద్ద వాహనదారులకు ఢీకొని ప్రాణాలు కోల్పోయారు. మలుపుల రోడ్లో బైక్ అదుపుతప్పి కింద పడటంతో గాయాలైన వారు చాలామంది ఉన్నారు.ఈ మార్గంలో ప్రమాదాలు సర్వసాధారణమయ్యాయి.ప్రమాదాలతో ప్రాణాలే కోల్పోయారు. మరికొందరు గాయాల పాలయ్యారు. మూల మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసి సదును చేయాలని లేనిపక్షంలో ఇటువంటి ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయని నల్లకుంట గ్రామస్తులు కోరుతున్నారు.

## వైద్యులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పై జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఆసుపత్రిలో రోగుల హక్కులు మరియు వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అక్కడ పనిచేస్తున్న డాక్టర్ల ,సిబ్బంది యొక్క అర్హతను ఆసుపత్రికి వచ్చే రోగులకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అలాగే అర్హతకు మించి వైద్యం చేస్తున్న వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆసుపత్రులలో పనిచేసే వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల్లో క్షతగాత్రులకు తక్షణ వైద్యం అందించేందుకు దగ్గరలో ఉన్న ఆస్పత్రులకు తరలించి తక్షణ చికిత్స అందేందుకు జియో ట్యాగింగ్ చేయాలని, ప్రమాదకరంగా ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో మరియు రక్త పరీక్ష కేంద్రాల్లో పరీక్షల యొక్క ధరల పట్టికను ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐ.ఎం.ఎ అధ్యక్షులు అరికల భాస్కర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అనుమతులు లేని ఆసుపత్రులను ,క్లినిక్ లాబ్లను సీజ్. చేసి ,నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ సభ్యులు డా. మధువరన్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, ఉమా మహేశ్వరీ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

ఐడీవోసీలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగింది. దీనిలో ముఖ్యంగా పోలీసు డిపార్ట్మెంట్, జాయింట్ ఇన్స్పెక్షన్ ద్వారా సూచించిన వాహన ప్రమాద స్థలాలకు వెంటనే తగిన ఎస్టిమేట్స్ తయారు చేసి పంపవలసిందిగా ఆదేశించడం అయినది. జిల్లాలో అన్ని రహదారులపై ఉన్న గుంతలను ఈ నెల ఆఖరి లోగా పూర్తి చేయమని అన్ని ఇంజనీరింగ్ శాఖలను ఆదేశించడం అయినది. పాఠశాల, కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతను గురించి అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయాలని డీఈవోను సుశించడం జరిగింది. సింగరేణి ఏరియా లో వాయు కాలుష్యం మరియు దుమ్ము వలన పడుతున్న ఇబ్బందిని తొలిగించాల్ని సింగరేణి, ఐటీసీ, ఏడీ మైనింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, డీటీవో సదానందం, ఈఈలు వేంకటేశ్వరావు, లాల్ సింగ్, శ్రీనివాస రావు, తానజీ, ఎన్‌హెచ్ నుంచి శైలజ, మేనేజర్ ఖమ్మం, అన్ని మున్సిపల్ కమిషనర్లు, డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, డీఈవో వెంకట చారి పాల్గొన్నారు.

## 8 డ్రగ్స్ నివారణ అందరి బాధ్యత



*దమ్మ పేట రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :*

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని స్థానిక పోలీస్ ఎసై .సాయికిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ర్యాలీ జరిపారు. ఎసై మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో మాధక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా ర్యాలీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పాల్వంచ ఎసిపి సూచనల ప్రకారం, అశ్వారావుపేట సిఐ,కరుణాకర్ ఆధ్వర్యంలో విద్యార్ధులతో ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ సూచనలతో ఉన్న వాల్‌పోస్టర్ లను , ప్లేకార్డులను చూపుతూ విద్యార్డులు ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి, పోలీస్ సిబ్బంది నాగముత్యం,రాజు, నరసింహారావు,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో కార్తీక అన్నసమారాధన



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:*

స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం కార్తీక అన్నసమారాధన నిర్వహించారు. కార్తీకమాసం పురష్కరించుకొని దేవాలయంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు జరిపారు. అమ్మవారికి కుంకుమ పూజలు, అలంకరణలు, పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దేవస్థాన కమిటి సభ్యులు భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ చేయూత

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:*

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. మండలంలోని ఆసుపాక గ్రామంలో రెండు రోజుల క్రితం పింగుల రాముకి చెందిన ఇల్లు అగ్నిప్రమాదానికి గురైంది. దీంతో బుధవారం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో బాధితుల కుటుంబానికి



నిత్యావసర సరుకులు, 2 బస్తాల బియ్యం, వంట సామగ్రి, దుస్తులు, దుప్పట్లు, కూరగాయాలుపంపిణీ చేశారు. ఇదిలా ఉండగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసాని చంద్రమోహన్, లోకం సాంబశివరావు, నల్లపు రామారావు, ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళి, ముస్తఫా, సత్యనారాయణ, దిడ్డి వీరబాబు, నాగేంద్రరావు, తల్లాడ వెంకటేశ్వరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ జంటకు వివాహం

*దమ్మ పేట, నవంబర్ 13 ప్రభాతవార్త:*

మండలంలోని మందలపల్లి సాయిబాబ గుడిలో ఓ ప్రేమజంట వివాహం చేసుకున్నారు. బుధవారం ఓ ప్రేమ జంట శ్రీదుర్గా కల్యాణి మహిళా మండలిని ఆశ్రయించగా ఇద్దరూ మేజర్‌లు కావడంతో ప్రేమ జంట ఇష్టపూర్వకంగా సాయిబాబ గుడిలో మహిళా మండలి సభ్యులు వివాహం చేశారు.







## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



*దమ్మ పేట, నవంబర్ 13 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నాచారం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి తరుగు, తేమశాతం తదితర విషయాలలో జాగ్రత్తలు పాటించి కొనుగోలు చేయాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320లు, సాధారణ ధాన్యానికి రూ.2300లు, సన్నరకం ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు రూ.500ల బోనస్ అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. రైతులు వీటిని గమనించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, తహశీల్దార్ నరేష్, వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్టం ఎర్రప్ప, డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన ర్యాలీ



*దమ్మ పేట, నవంబర్ 13 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాలు, పోల్వంచ డిఎస్పీ సూచనలు, అశ్వారావుపేట సిఐ కరుణాకర్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో మాదక ద్రవ్యాల నియంత్రణపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో దమ్మపేట పట్టణంలో ఈ ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ నిషేదిత మాదక ద్రవ్యాలను ఎవరు వినియోగించినా, రవాణా చేసినా, అమ్మినా, కొన్న చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు. అదే విధంగా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, నాగముత్యం, రాజులు, నర్సింహారావు, హైస్కూల్ టీచర్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ఘనంగా జ్యోతిర్లింగార్చన

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో గల రామాలయంలో జ్యోతిర్లిం గార్చన కార్యక్ర



మాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. కార్తీకమాసం పురష్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దేవాలయ భక్తబృందం జ్యోతిర్లింగార్చన ఆకారలంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు.

# డ్రైనేజీలు దాటి వచ్చిన ఆక్రమణలు

### పట్టించుకోని గ్రామపంచాయతీ ప్రేక్షక పాత్రలో ఆర్ అండ్ బి రెవెన్యూ శాఖలు

*కారేపల్లి నవంబర్ 13ప్రభాతవార్త*

ప్రతినిత్యం రద్దీగా ఉండే కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో ఏర్పాటుచేసిన డ్రైనేజీలు దాటి వచ్చి కూరగాయల దుకాణాలు చిరు వ్యాపారులు రహదారి మార్గంపైనే విక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలు పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది రహదారులపై ఆక్రమణలను తొలగించాల్సిన పంచాయితీ సిబ్బంది నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉదాసీనత గా వ్యవహరించడంతోని ఈ సమస్య ఉత్పన్నమవుతుందని స్పష్టమవుతుంది. ఇకపోతే ఆర్ అండ్ బి రెవెన్యూ శాఖల అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంతో యదేచ్ఛగా ఆక్రమణలు ప్రారంభమయ్యాయి .మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి ప్రతిరోజు గ్రామ పంచాయతీల నుండి వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాల వారు రైలు ప్రయాణం నిమిత్తం వెళ్లే ప్రయాణికులు స్టేషన్ బజార్ మార్గాన్ని ప్రయాణించాల్సి వస్తుంది ఇకపోతే రహదారి





మార్గంపైనే వాహనాలు నిలిపివేయడంతో పాటు కొనుగోలు చేసే వ్యక్తులతో విపరీతంగా రద్దీ ఏర్పడుతుంది దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. గత కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో డ్రైనేజీ ఆక్రమణలు తొలగించడంతోపాటు రహదారి మార్గంపై దుకాణాలను తొలగించిన క్రమంలో రాకపోకలకు మార్గం సుగమం అయింది. అయితే ఇటీవల రాజీవ్ విగ్రహం వద్ద పక్కనే కూరగాయల విక్రయించడంతో పాటు డ్రైనేజీ దాటి కూల్ డ్రింక్ ట్రేలు దుకాణాల ముందు కట్టడాలు డ్రైనేజ్ దాటి ఏర్పాటు చేశారు దీంతో మరొకసారి రహదారి మార్గంపై ప్రయాణం కష్టతరంగా మారింది ప్రధాన రహదారికి ఇరువైపులా ఒకరిని చూచి మరొకరు రేకుల షెడ్లు వేయడంతో పాటు కూరగాయల దుకాణాలు వీధి వ్యాపారులు తోపుడుబండ్లతో ఆవాసాలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొని రహదారి మార్గం పైనే బండ్లను ఉంచుతున్నారు. ఈ పరిస్థితి ఇలా ఉంటే రహదారులు భవనాల శాఖ సిబ్బంది గానీ పర్యవేక్షించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడమే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని విమర్శలు వస్తున్నాయి విధి నిర్వహణలో పౌరులకు ఆటంకం కలిగించినప్పుడు పంచాయితీ కార్యదర్శులు చట్టరీత్యా కనీసం జరిమానాలు వేయటం కూడా జరగటం లేదు ఇప్పటికైనా మండల అధికారులు గ్రామపంచాయతీ జోక్యం చేసుకొని డ్రైనేజీల ఆక్రమణను స్టేషన్ బజారు రహదారి మార్గంలో వాహనాల రాకపోకులకు అంతరాయం కలగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*కారేపల్లి, నవంబర్ 13: ప్రభాతవార్త*

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు డోలమైట్ యాజమాన్యం సహకరించాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు మండల కేంద్రమైన కారేపల్లిలో ప్రజా మరుగుదొడ్లను బుధవారం వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్టాండ్ సెంటర్ కు ఎంతో ప్రాధాన్యత ఉందని ఇక్కడకు పర్యటనకు విచ్చేసిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం మన ముఖ్యమంత్రిగా ప్రజా పాలన కొనసాగిస్తున్నారన్నారు కారేపల్లి గ్రామంలో మండల ప్రజలందరికీ మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు సహకరించిన మాదారం డోలమైట్ మైన్స్ అధికారులకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఆరు లక్షల 70 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన టాయిలెట్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు అదేవిధంగా కారేపల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటును చేపట్టాలని కోరారు. మండలాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం పనిచేస్తూ ఉంటానని, తన దృష్టికి తీసుకుని వచ్చిన ప్రతి సమస్యను శక్తివంచన లేకుండా పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికే కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 30 లక్షలు మంజూరు చేశానన్నారు. భవిష్యత్తులో జిల్లా మంత్రుల సహకారంతో సింగరేణి మండలాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన స్థలం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో నుంచి కాపాడిన ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, ఖలీలుల్లా ఖాన్, నాగయ్య, తొగర శ్రీను, పెంటయ్య లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సురేందర్, ఎంపీఓ ఎం రవీంద్ర ప్రసాద్, మాదారం డోలమైట్ మైన్స్ డీజీఎం



విఎన్ రాజు, జయరాజు, పర్సనల్ మేనేజర్ చిట్టి రాజు, ఐఎన్ టియుసి నాయకులు శ్రీరాములు, సిఐటియు నాయకులు జి నరసింహారావు, కొల్లి వీరయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు సురేందర్ మనియర్, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రామ్మూర్తి నాయక్, పెద్ద బోయిన ఉమా శంకర్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, గుగులోతు శీను నాయక్, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు బీముడు, పోలగాని శ్రీనివాస్, మేదరి వీర ప్రతాప్, అనీఫ్, తాజుద్దీన్, మేదరి రాజా, ఎండి యాకూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే

*కారేపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*

సమగ్ర కుటుంబ సర్వేను కారేపల్లి లో బుధవారం శాసనసభ్యులు



మాలోత్ రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ పరిశీలించారు ఎన్యుమరేటర్ తలారి విజయ కుమారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పూర్తి సమాచారాన్ని ఎన్యుమరే టర్లు కుటుంబ సభ్యుల నుండి సేకరించాల్సి ఉంటుందన్నారు సర్వే నిర్వహణలో ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే సిబ్బంది వాటి గూర్చి వివరించాల్సి ఉంటుందన్నారు. .అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే నిర్వహిస్తుందని ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ ఎం రవీంద్ర ప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు బానోత్ రామ్మూర్తి నాయక్ అడ్డగోడ ఐలయ్య సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు గుగులోతు శీను నాయక్ మల్లెల నాగేశ్వరరావు గుగులోతు బీముడు ప్రెసిడెంట్ పోలగాని శ్రీనివాస్ మేదరి వీర ప్రతాప్ టోనీ హనీఫ్ తాజుద్దీన్ మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆటల పోటీలు



*వైరా, నవంబర్13,ప్రభాతవార్త:*

వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో గత మూడు రోజులుగా పదో జోనల్‌స్థాయి స్పోర్ట్స్ బుధవారంతో ముగిశాయి. గత మూడు రోజులుగా ఆటల పోటీలు విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆటలాడారు. నిర్విఘ్నంగా కొనసాగుతున్న సంక్షేమ గురుకుల జోనల్ స్పోర్ట్స్ మూడో రోజు పోటాపోటీగా జరిగాయి. పలు గేమ్స్, స్పోర్ట్స్ ఈవెంట్స్‌లో పలువురు విద్యార్థులు గెలుపును అందుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత తెలిపారు. లాంగ్‌జంప్, హైజంప్, 400 రిలే క్యారమ్స్ చదరంగం తదితర క్రీడాంశాల్లో విద్యార్థులు నువ్వానేనా అన్నట్లు తలపడి ఫైనల్స్ చేరుకున్నట్లు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఓవరాల్ ఇంచార్జి కె.శ్రీదేవి వెల్లడించారు. సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో వైరా తహశీలానదర్ కెవి.శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వైరా కళాశాల విద్యార్థిని నృత్యం అలరించింది. ఈ సందర్భంగా తహశీల్దార్ చిన్నారి నాగసుష్మ, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసికి నగదు బహుమతిని అందజేశారు.





## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే.

*కారేపల్లి నవంబర్13: ప్రభాత వార్త*

మండల పరిధిలోని లింగమంజర గ్రామానికి చెందిన సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిఉమాదేవి దంపతుల కుమారుడు మనోజ్ రెడ్డి మోనికల వివాహం ఈనెల 10వ తేదీన జరగగా వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి నూతన జంటను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు బానోతు రామ్మూర్తి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ప్రముఖ వాస్తు పండితుడు వెగ్గళం నాగ బ్రహ్మచారి,బానోత్ దేవులనాయక్,మేదరి టోనీ,పెద్దబోయిన ఉమాశంకర్,గుగులోతు శ్రీను నాయక్,గుగులోతు బీముడు నాయక్,మేదరి రాజా,వాంకుడోత్ గోపాల్,తోటకూరి రాంబాబు,దమ్మాలపాటి రాంబాబు,అడ్డగోడ ఐలయ్య,ఎండి హనీఫ్,పురం గోవర్ధన్,మొగిలిచర్ల మల్లేశ్వరరావు,దూడ అర్జున్ రావు,ఎండి యాకూబ్ అలీ, అజ్మీర్ హేమ్లా నాయక్ త దితరులున్నారు.

## రేలకాయలపల్లిలో ఘనంగా కాళోజి వర్ధంతి

*కారేపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*

సింగరేణి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో బుధవారం నాడు కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పీఎంఆర్సి ఏసీఎంఓ ఎల్ రాములు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎల్ రాములు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు నిజం దామన నీటికి అరాచక పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఎక్కుపెట్టారని పుట్టుక నీది చావు నీది బతుకంతా సమాజానిదేనని అంటూ ఒక సీరాచుక్క లక్ష మొదళ్లకు కదలిక అన్న కాళోజి మాటలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు డి బిక్ష బి రమేష్ జీ సక్రాం డి వీరన్న ఎం రాంబాబు జి వీరన్న సిహెచ్ వెంకటేశ్వర్లు ఎం శివ ది తార విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీసీవో

*కారేపల్లి : నవంబర్ 13 ప్రభాతవార్త*

కారేపల్లి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా సహకార అధికారి జీ.గంగాధర్ బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న బోజనాన్ని, దానికి వాడుతున్న సరుకులు, బియ్యంను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి బ్భోరనం చేశారు. భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు నీరు తాగుతున్నారని వాకబు చేశారు. పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ద్వారా విద్యార్థులు త్రాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. తరగతులకు హాజరైన విద్యార్థులు, మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రేమతో భోజనం అందించాలని మధ్యాహ్న భోజన వర్కర్లకు సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం కే.శ్రీనివాసరావు, సొసైటీ కార్యదర్శి బల్లు హన్మంతరావు, విద్యాశాఖ అధికారులు వీ.మోతీలాల్, బీ.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు గన్నవరం రైతులు వినతిపత్రం

*వైరా, నవంబర్13,ప్రభాతవార్త:*

ఆగస్ట్31 సెప్టెంబర్1 తేదీలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం జాబితాలో మిస్ అయిన రైతులకు నష్టపరిహారం అందించాలని వైరా శాసనసభ సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్‌కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో విప్పలమడక, గన్నవరం రైతులు వినతిపత్రం అందజేశారు. వరదనీరుతో పంటలు కొట్టుకుపోయిన పంట పొలాలకు పరిహారం రాలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, విప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, రైతు సంఘం వైరా మండల అధ్యక్షులు మేడా శరబంది, పైడిపల్లి సాంబశివరావు, రుద్రాక్షల వెంకటయ్య, కాత్రేవుల వెంకటేశ్వర్లు, రుద్రాక్షల మురళి, ఏదులపుల్లయ్య పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ఐ ఎన్ టి యు సి ధ్యేయం

*సత్తుపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి మైన్ లో ఐఎన్టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం రీజియన్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ లు హాజరై మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియా గెలుపుకు సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడు కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యంతో ప్రతి సమస్యపై చర్చిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ కార్మికుల పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో గత ఆర్థిక సంవత్సరం సంబంధించిన లాభాల వాటా 33 ఇప్పించడం జరిగిందని , అదేవిధంగా



కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సుదీర్ఘకాలంగా ఉద్యోగుల పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు ముఖ్యంగా ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సైలో బంకర్ లో లిఫ్ట్ , క్యాంటీన్ ఆధునికరణ , డస్ట్ అలవెన్స్ , స్పెషల్ ఇన్సెంటివ్ , ఓపెన్ స్టేజి ఇతర మౌలిక సదుపాయాలు వెంటనే సమకూర్చాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ఎల్లప్పుడూ సంస్థ పరిరక్షణ , కార్మికుల సంక్షేమం , కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన్నే పోరాడుతుందని తెలియజేశారు. అనంతరం జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్ తో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. డి.జి.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , బట్టి విక్రమార్క , తీగల క్రాంతి కుమార్ , సీతారామరాజు , రిషి కుమార్ , పిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నవీన్ , రమేష్ , చంద్రశేఖర్ , ఆడపు రవి , రవీందర్ , కోరి మోహన్లాల్ , జాను , సందీప్ , నాగయ్య , ఎర్రబల్లి ఈశ్వర్ , బొంతు శ్రీనివాస్ , షరీన్ , దామోదర్ , చంద్రగిరి మోహన్ , అశోక్ , భవాని శంకర్ , చలపతి , లక్ష్మణరావు , కృష్ణ , కళ్యాణ్ , శ్రీహరి , ఉపేందర్ , చార్లెస్ , అశోక్ , జనగం శ్రీనివాస్ , శ్రీనివాస్ , ప్రకాష్ , అర్జున్ , కళ్యాణ్ , లక్ష్మణ్ సింగ్ , శ్రీనివాస్ , కుమార్ , జగన్నాధ రావు , నాగేందర్ , నగేష్ , ఇతర ముఖ్య నాయకులు , మరియు డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

*వేంసూర్ నవంబర్ 13 ప్రభాతవార్త .*

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ భూములు,బంజర భూములు చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు.నరసింహారావు డిమాండ్ చేశారు. వేంసూర్ మండలం కందుకూరు గ్రామంలో సిపిఐ వంద సంవత్సరాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో. భాగంగా జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు ప్రభుత్వ భూములు భూస్వాములు కార్పొరేట్ సంస్థల చేతుల్లో నలిగిపోతున్నాయని అట్టి భూమిని బయటికి తీసి పేదలకు పంపిణీ చేయాలని కోనేరు రంగారావు కమిటీ తరహా కమిటీ ఏర్పాటు చేసి పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా ఇళ్ల స్థలాలు లేని పేదలు అనేకమంది ఉన్నారని వారందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద సంవత్సరాల అయిన సందర్భంగా గ్రామ గ్రామాన సభ్యత్వం నమోదు చేయించి డిసెంబర్ 26వ తారీకు నుండి గ్రామ గ్రామాన శతజయంతి వారోత్సవ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.దేశంలో ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నమొట్టమొదటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సంపూర్ణ స్వతంత్రం కోసం పీడిత ప్రజల హక్కుల కోసం కార్మికుల కోసం కష్టజీవుల కోసం దున్నేవాడికే భూమి కావాలని నినదించి పోరాడినపార్టీ సిపిఐ అని



సిపిఐ 100 వసంతాల ఉత్సవాలు జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు రామలక్ష్మి,రైతు సంఘం నాయకులు నారాయణరావు,ఏఐవైఎఫ్ నాయకులు ఎస్కే.హమీద్,కోటమర్తి.రాములు,శాఖ కార్యదర్శి పుష్ప,జయమ్మ,సావిత్రి సరసమ్మ దుర్గ రాణి నడ్డి వెంకటేశ్వరరావు,నాగమ్మ వరలక్ష్మి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

*సత్తుపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*

సత్తుపల్లి లోని జ్యోతి నిలయం పాఠశాల లో మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వితిళీ కు సంబంధించి రిసోర్స్ పర్సన్స్ ద్వారా అంశాలను అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో వచ్చే నెల 4న 3,6 9 వ తరగతి విద్యార్థులకూ జరగబోవు వితిళీ పరీక్ష కు సంబంధించి విద్యార్థులను మరింత శ్రద్ధ వహించి మంచి ఫలితాలు వచ్చేలా శిక్షణ ఇవ్వగలరని ప్రధానోపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి యన్ .రాజేశ్వరరావు కోరారు. ఈకార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవికుమార్ వితిళీ పరీక్ష ఫలితాల ఆవశ్యకత ను తెలియచేసి, జిల్లా ను అగ్రస్థానంలో ఉండునట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు ఫొటో నెం. 0301 తల్లాడ : సన్రైస్ సివిల్ వర్క్స్ కార్యాలయం ప్రారంభం

## సన్‌రైస్ సివిల్ వర్క్స్ కార్యాలయం ప్రారంభం

*తల్లాడ, నవంబర్ 13, ప్రభాతవార్త*



రైతులకు అందుబాటులో ఉండేలా లైసెన్స్‌డ్ సర్వేయర్ విధులు నిర్వహిస్తే ప్రజల్లో నమ్మకం కలుగుతుందని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. తల్లాడలోని సన్‌రైస్ సివిల్ వర్క్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వాహకులు సున్నం రవితేజ బాలసానిని, ఎస్సై కొండలరావులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ సర్వేయర్‌ల కొరత ఉన్నందున లైసెన్స్ పొందిన సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల రాము తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఆర్‌డిఓ

*సత్తుపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే విధానాన్ని గ్రామాల్లో జరుగుతున్న తీరును కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర



గౌడ్ బుధవారం పరిశీలించారు ప్రభుత్వం ఆదేశానుసారం ఈనెల ఆరో తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రయోగాత్మంగా అధికారులతో ప్రారంభించడం జరిగింది దీనిలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలోని పలు వీధుల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే విధానాన్ని మరియు మండల పరిధిలోని బే తూపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆర్డీవో రాజేంద్ర గౌడ్ పరిశీలించారు అనంతరం సిబ్బందికి ఈ సర్వే విధానంపై సూచనలు సలహాలను అందించారు ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన ఫార్మేట్ ప్రకారం ఇంటియజమాని నీ వివరంగా అడిగి వారు చెప్పిన విషయాలనుఫార్మేట్ లో పొందుపరిచిన విధంగా తప్పులు పోకుండా రాయాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు తాసిల్దార్ యోగేశ్వర రావు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఎం పి ఓ టి కృష్ణ ఆర్ ఐ జన్మియా తదితరులు పాల్గొన్నారు




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి. విశ్వశాంతి లో "బాల దినోత్సవ్". ..



*సత్తుపల్లి నవంబర్ 13*

.. ప్రభాతవార్త..... క్రమశిక్షణ ,సమయపాలన పాటిస్తూ వినయ విధేయతలతో విద్యనభ్యసించడం ద్వారా ఉన్నత స్థితికి చేరవచ్చని సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. విశ్వశాంతి విద్యాలయంలో బుధవారం "బాల దినోత్సవ్" జరిగింది. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా టాలెంట్ టెస్ట్, వేమన పద్యాలు, కూచిపూడి నృత్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా రాజేశ్వరరావు బహుమతులు అందజేశారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ... రేపటి పౌరులైన నేటి బాలలు పనితీరుతోనే దేశ భవిత ఆధారపడి ఉందన్నారు. తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులను గౌరవిస్తూ జ్ఞాన సముపార్జన చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై దృష్టి సారించాలని కోరారు. కృషి , పట్టుదల ,క్రమశిక్షణతో కూడిన జీవితం ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని విద్యార్థులకు హితబోధ చేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నరుకుల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి సింగరేణి సంస్థ కోటి 93 లక్షల 5679 రూపాయలు చెల్లింపు



*సత్తుపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*


సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు నివాస గృహ సముదాయాలు కోసం పట్టణ పరిధిలోని అయ్యగారి పేటలో నిర్మించిన 29 ఎకరాల 15 గుంటల స్థలంలో నిర్మించిన గృహాలకు మున్సిపాలిటీ కి సింగరేణి సంస్థ కోటి 93 లక్షల 5679 రూపాయలు చెల్లించడం జరిగింది గృహాల నిర్మాణం నిమిత్తం పైన తెలిపిన అమోంట్ను మున్సిపాలిటీకి ఫీజు చెల్లించాల్సిందిగా మున్సిపాలిటీ అధికారులు సింగరేణికి సమాచారం ఇవ్వటం జరిగింది పట్టణంలోనే అయ్యగారు పేటలోని సర్వేనెంబర్ 173 175 లలో 15 కుంటల స్థలంలో నిర్మిస్తున్న భవనాలకు అనుమతులు కోసం సింగరేణి సంస్థ మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోవడంతో పైన తెలిపిన అమోంటు చెల్లించాల్సిందిగా మున్సిపాలిటీ సింగరేణికి సమాచారం ఇవ్వడం జరిగింది దీనిలో భాగంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆదేశాల మేరకు ఎస్ ఓ టు జి ఎం ఎం కోటిరెడ్డి బుధవారం మున్సిపల్ కమిషనర్ రవికుమార్ కు కోటి 93 లక్షల 54 వేల 799 చెక్కును ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ పి రామకృష్ణ ఏజీఎం ఫైనాన్స్ హాన్న సుమలత జే వి ఆర్ పి ఓ ప్రహ్లాద్ డిప్యూటీ ఎస్సీ సివిల్ రవికుమార్ వెల్ఫేర్ అధికారి దేవదాసు సివిల్ సూపర్వైజర్ నవీన్ తదితరులు హాజరయ్యారు

# క్రీడా పోటీలు క్రీడాకారులలో మానసికోల్లాసాని కల్గిస్తాయి

**-మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, నవంబర్ 13 (ప్రభాతవార్త):*

కబడ్డీ పోటీల వలన క్రీడాకారులలో మానసిక ఉల్లాసాన్ని, వికాసంను కల్గిస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి వెల్లడించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కల్గి ఉండాలని ఆయన చెప్పారు. కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు రాజేశ్వరపురం గ్రామం నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సౌజన్యంలో ఆగ్రామ మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య నాయకత్వంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరుగనున్న ఇన్విటేషన్ మహిళా కబడ్డీ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. తొలుత జ్యోతిని వెలిగించి, జండాను ఆవిష్కరించి, కబడ్డీ క్రీడా పోటీలను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. కబడ్డీ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా ఒలంపిక్ స్థాయి వరకు క్రీడాకారులు ఎదిగేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన చెప్పారు. ఈ పోటీలలో రెండు రాష్ట్రాలకు చెందిన దాదాపు 18 క్రీడా టీమ్‌లు పాల్గొంటాయని క్రీడా పోటీల నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, కొర్లకుంట నాగేశ్వరరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, క్రీడా పోటీల నిర్వాహకులు దండా నర్సింహారావు, యలమద్ది లెనిన్, పుసులూరి శారద, దండా సతీష్, తాటికొండ రవి, ఎస్.కే.సోందుమియా, దండా నవీన్, బీసు వీరయ్య, వీరవెల్లి నాగరాజు, దంతాల రవి తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సిసిఐ పత్తి కొనుగోళ్లకు మూడు రోజులు సెలవులు

**-18వ తేదీన యధావిధిగా పత్తి కొనుగోళ్లు**

*నేలకొండపల్లి, నవంబర్ 13 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలోని సువర్ణాపురం గ్రామంలో గల ఉషశ్రీ జిన్నింగ్ మిల్లు నందు సిసిఐ వారు ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు కేంద్రంకు వరుసగా మూడు రోజులు సెలవులు ప్రకటించారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు బుధవారం స్దానిక విలేకరులకు తెలిపారు. 15వ తేదీన గురునానక్ జయంతికి సెలవు, 16వ తేదీన వారాంతం సెలవు, 17వ తేదీన ఆదివారం సెలవు దినాలుగా ప్రకటించారని ఆయన చెప్పారు. 18వ తేదీ సోమవారం నుంచి సిసిఐ వారు యధివిధిగా పత్తి కొనుగోళ్ళు నిర్వహిస్తారని పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన చెప్పారు. సిసిఐ వారికి పత్తి అమ్ముకునే రైతులు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు కాటాలు జరిగే విధంగా పత్తి వాహనాలను తీసుకు రావాలని ఆయన చెప్పారు. సిసిఐ సాఫ్ట్‌వేర్ 6గంటల తరువాత కాటాలు తీసుకోవడం లేదని ఆయన చెప్పారు. కావునా, పత్తి రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

*నేలకొండపల్లి, నవంబర్ 13 (ప్రభాతవార్త):*

ఇటీవల నేలకొండపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన పిట్టల భద్రమ్మ మృతిని పురస్కరించుకుని మృతురాలు కుటుంబ సభ్యులను బుధవారం పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి పరామర్శించారు. మృతురాలు భద్రమ్మ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్లారపు లక్ష్మీబాయి మృతిని పురస్కరించుకుని మృతురాలు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అంతకు ముందు మృతురాలు మల్లారపు లక్ష్మీబాయి చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తెలంగాణ ఉద్యమకారుడు కాసాని నాగేశ్వరరావును ఆయన పరామర్శించారు.



అంతేకాక, నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులు సిరికొండ మహేష్, స్వరూపలను ఆయన ఆశీర్వదించారు. అలాగే, సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం నందు వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులు నాగబండి ఐశ్వర్య, ఈశ్వర్‌కృష్ణలను మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు ఎస్.కే.హుస్సేన్, కమదనపు ప్రవీణ్, లింగం



యలమంద, దేశబోయిన శ్రీనివాస్, సాయిని సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కోటూరి ప్రసాదు, కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే

**లాల్‌సింగ్‌తండా, గైగొళ్లపల్లి గ్రామాలలో సర్వేను తనిఖీ చేసిన ఎంపీడీవో, ఎంపీవో**

*కూసుమంచి, నవంబర్ 13 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండల వ్యాప్తంగా ఇంటింటి సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఎంపీడీవో, ఎంపీవో వేణుగోపాల్ రెడ్డి, రాంచందర్ రావులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లాల్‌సింగ్‌తండా, ఉడుతలగూడెం, గైగొళ్లపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే బృదాలకు ప్రతి గ్రామంలోని జనం అంతా సహకరించి వారి కుటుంబ వివరాలు తెలపాలన్నారు. ఆధార్ కార్డులు, పాస్ పుస్తకాలు, బ్యాంకు ఖాతా వివరాలు తదితర అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారం తమవద్ద ఉంచుకోవాలని కోరారు. ఎక్కడా అవకతవకలకు తావు ఇవ్వకుండా వివరాలు నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. బుధవారం మండలవ్యాప్తంగా 1468 ఇండ్లను సర్వే చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 20836 కుటుంబాలకు గాను 6231 కుటుంబాలు సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవోలతో పాటు గైగొళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి చంటి, లాల్‌సింగ్ తండా కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధజలం వృధా.... జీళ్లచెరువు, గోపాలరావుపేట మధ్యలో పైపులైన్ లీక్

**భగీరథ నీరు వాగుపాలు.. తవ్వి వదిలేసిన అధికారులు పంట పొలాలలో చేరుతున్న నీరు గగ్గోలు పెడుతున్న రైతులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**

*కూసుమంచి, నవంబర్ 13 (ప్రభాతవార్త) :*

స్వచ్ఛమైన తాగునీరు మిషన్ భగీరథ పథకం ద్వారా ఊరూరా సరఫరా చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడంలేదు. నిత్యం ఏదో ఒకచోట పైపులైన్ పగలడం, నీరులీకవడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. కూసుమంచి మండలం గోపాలరావుపేట గ్రామ సమీపంలో భగీరథ పైపులైన్ లీకవడంతో సమీపంలోని పంటపొలాలలోకి నీరు చేరి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెయిన్ లైన్ రిపేరుతో ఎగువ గ్రామాలలో నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

రెండు నెలలుగా శుద్ధజలం వృథా..

గోపాలరావుపేట సమీపంలో పైపులైన్ సుమారు రెండునెలలుగా లీకవుతున్నా



సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్రతరం అయి ప్రస్తుతం పంటపొలాలలోకి నీరు చేరి రైతులు నానా సమస్యలు ఎదుర్కొంటున్నారు.

తవ్వి వదిలేసిన అధికారులు..

రెండు నెలలుగా పైపులైన్ లీకవుతుంటే ఇటీవల కాలంలో అధికారులు పైపులైన్ తవ్వారు మరమ్మతులు చేపట్టారు. కానీ ఆ ప్రయత్నం విఫలమై సమస్య మరీ ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం పైపులైన్ మరమ్మతుకోసం అధికారులు తోడిన గుంత బావిని తలపిస్తూ, వృధాగా పోతున్న నీరు వాగును తలపిస్తుంది.

అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

పైపులైన్ తవ్వి వదిలేసిన అధికారులు ఇప్పటికైనా వెంటనే మరమ్మతు చేపట్టి రైతుల పొలాలలోకి వెళుతున్న నీటిని అరికట్టాలని రైతులు కోరుతున్నారు. ఎగువ గ్రామాలకు నీటి పునరుద్ధరణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



## కోతులు, కుక్కల బెడద నివారించాలని వినతి

*కూసుమంచి, నవంబర్ 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం పోచారం గ్రామంలో వీధికుక్కలు, కోతుల బెడద నివారించాలని సీపీఎం ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. బుధవారం వారు గ్రామంలో వీధికుక్కలు, కోతులు విపరీతంగా జనావాసాలలోకి చొరబడి నానా బీభత్సం సృష్టిస్తున్నాయని వారు వినతిలో పేర్కొన్నారు. తక్షణమే సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరారు. చిన్నపిల్లలు, వృద్దులను పలు సందర్భాలలో గాయపరిచినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ సమస్యను మండలాధికారులకు తెలియజేసి వారి సూచనమేరకు చర్యలు తీసుకోనున్నట్లు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీపీఎం శాఖ కార్యదర్శి రెడ్డిమల్ల వెంకటయ్య, శాఖ సభ్యులు తాటికొండ నరేందర్‌రెడ్డి, ఇరుగు రంగ, కుక్క పుల్లయ్య, మునారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా పిల్లలు గొప్ప స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**సమాజంలో మన వంతు 10 మందికి సహాయం అందించాలి**
**తలసేమియా చిన్నారులను కలిసిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, నవంబర్ 13, ప్రభాతవార్త :** పిల్లలు బాగా చదువుకొంటూ, తలసేమియా వ్యాధి నుంచి కోలుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి, సమాజంలో పది మందికి సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్, వైరా రోడ్డులోని రితన్య ఆసుపత్రిలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని, తలసేమియా పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ కుటుంబంలో వచ్చిన బాధ ఇతరులకు రావద్దని గొప్ప ఆలోచన, మంచి మనస్సుతో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసిన ఫౌండర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ప్రయాణంలో అనేక మందికి సహాయం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయాలంటే మీడియా సహకారం చాలా అవసరమని అన్నారు. నొప్పిని తట్టుకునే శక్తి ఉన్న వారికే భగవంతుడు ఆ నొప్పి అందిస్తారని, పిల్లలు బాగా చదువుకొని తలసేమియా నుంచి కోలుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, డా. డి. నారాయణ మూర్తిలను ఆదర్శంగా తీసుకుంటూ సమాజంలో పది మందికి సహాయపడే విధంగా పిల్లలు ఎదగాలని కలెక్టర్ అన్నారు. పిల్లలు పెద్ద కలలు కనాలని వైద్యులు, కలెక్టర్, శాస్త్రవేత్తలు వంటి గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లలు జంక్ ఫుడ్, చాక్లెట్లు వంటివి తినడం తగ్గించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరం క్యాంప్ నుంచి సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న కలెక్టరేట్ కు వచ్చి తెలియజేయాలని, పరిష్కారానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని, తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ, 2009 లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించామని, ప్రతి నెలా 220 మంది పిల్లలకు అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. తలసేమియా వ్యాధి ఎలా వస్తుంది అనే అంశంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కళాశాలలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా దాదాపు 7 వేల మందికి పైగా విద్యార్థులకు తలసేమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించామని అన్నారు. మా కుటుంబంలో ఒక చిన్న పిల్లవాడిని తలసేమియా వ్యాధితో కోల్పోయామని, ఇతరులకు ఆ బాధ కలగవద్దనే ఉద్దేశ్యంతో ఈ సంస్థ ఏర్పాటు చేశామని అన్నారు. మరో స్వచ్ఛంద సంస్థతో సమన్వయం చేసుకుంటూ 12 మంది పిల్లలకు బోన్ మారో ఆపరేషన్లు చేయించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ విజయం సాధించడంలో మీడియా మంచి సహకారం అందించిందని అన్నారు. డా. నారాయణ మూర్తి మాట్లాడుతూ, సంకల్ప స్వచ్ఛంద సంస్థకు కలెక్టర్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్న పిల్లలకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 5 ప్రకారం సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రావడం లేదని దీనిని పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్న ఫౌండర్ అనిత, పావనిలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. మాధవరావు, సభ్యులు రవి చందర్, పావని, తదితరులు పాల్గొన్నారు.




# అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు

**ఆరు తులాల బంగారం,వెండి,ఆటో,బైకు స్వాధీనం**

**రఘునాధపాలెం,నవంబర్13, ప్రభాత వార్త:-**

బుధవారం మధ్యాహ్నం 1.00 గంటల సమయంలో రఘునాధపాలెం ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్ ఆదేశాల మేరకు పి.ప్రవీణ్ కుమార్ ఎస్సై తన సిబ్బందితో కలిసి రఘునాధపాలెం గ్రామం ఆపిల్ సెంటర్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా ముగ్గురు వ్యక్తులు తమ వద్ద ఉన్న ఒక ఆటో ఒక మోటార్ సైకిల్పై వస్తు పోలీసు వారిని చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించగా ముగ్గురు వ్యక్తులను కొంత దూరంలో పట్టుకొని విచారించగా వారి పేర్లు వడ్లకొండ శివ సాయి, సాయి తండ్రి:రాములు ఖానాపురం గ్రామము, ఖమ్మం అర్బన్ మండలము మరియు బెల్లి సందీప్, తండ్రి: సమ్మయ్య దమ్మన్నపేట గ్రామము, వర్ధన్నపేట మండలం, వరంగల్ జిల్లా, రాపర్తి బాబ్జి తండ్రి; సత్యనారాయణ యుపిహెచ్ కాలనీ ఖానాపురం గ్రామము ఖమ్మం అర్బన్ మండలం వి/వి తాటిపర్తి గ్రామము గొల్లప్రోలు మండలం ఈస్ట్ గోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము అని తెలియపరిచి, వారు ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండలం నందు, హైదరాబాదులోని మియాపూర్ ఏరియా నందు, కూసుమంచి మండలం నందు, కోహెడ మండలం నందు నేలకొండపల్లి మండలం నందు, వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి ఏరియా నందు,రఘునాధపాలెం మండలంలోని పాపటపల్లి గ్రామం నందు, డోర్నకల్ మండలం నందు, ఖమ్మం రూరల్ మండలంలోని కాచిరాజుగూడెం గ్రామం నందు చోరీకి పాల్పడినట్టు నేరాలను ఒప్పుకున్నందున వారిని వారి వద్ద నుండి 21 తులాల వెండి పట్టీలు, ఆర తులం బంగారపు చెవి దిద్దులు, ఒక ఆటో మరియు ఒక మోటార్ సైకిల్లను స్వాధీన పరుచుకొని సదరు ముగ్గురు వ్యక్తులను ఆధీనంలోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం మూడవ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఖమ్మం నందు హాజరు పరచడం జరిగింది

# కన్నుల పండుగగా శ్రీకవిత కళ్యాణ మహోత్సవం







**ఖమ్మం,నవంబర్ 13, ప్రభాతవార్త:** ఖమ్మంలోని శ్రీ కవిత విద్యాసంస్థల అధినేత పారుపల్లి ఉషాకిరణ్కుమార్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీకవిత వివాహము హైద్రాబాద్లోని అన్వయ కన్వెన్షన్హాల్లో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా వేదపండితుల ఆశీర్వవచనాల నడుమ మంత్రులు, మాజీ మంత్రులు, శాసనసభ్యులు, ఎంపీలు, మాజీ ఎంపీలు తదితర ముఖ్యనేతల సినీ ప్రముఖుల ఆశీర్వవచనాల నడుమ కన్నుల పండువగా జరిగింది. శ్రీకవిత, మోనిష్ నవదంపతుల కళ్యాణానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, టిఆర్ఎస్ రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ దగ్గుపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, సినీ హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందం, మాజీ మంత్రులు జగదీష్రెడ్డి, పువ్వాడ అజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇగో రూపంలో వెంటాడిన మృత్యువు

**లారీ డ్రైవర్తో ఘర్షణ ఎదురెళ్లి ఆపే ప్రయత్నంలో ఢీకొట్టిన లారీ**
**హత్యాయత్నంగా కేసు నమోదు చేసిన పోలీసులు**

**మధిర నవంబర్ 13 ప్రభాతవార్త**

తాను ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వెనక నుండి వస్తున్న లారీ డ్రైవర్ సైడ్ కోసం హారం కొట్టడాన్ని అవమానంగా భావించిన ఒక వ్యక్తి చివరకు లారీనీ వెంబడించి ఆపే ప్రయత్నంలో లారీ ఢీకొని మృత్యు ఒడిలోకి చేరుకున్న సంఘటన ఇది. మంగళవారం రాత్రి మండల పరిధిలోని కృష్ణాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి విస్తు పోయే నిజాలు వెలుగుచూశాయి. కల్లూరు మండలం ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపూడి సోమయ్య (32) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వైరా నుండి బోనకల్ మండలం రాపల్లి గ్రామంలో బంధువుల ఇంట్లో జరుగుతున్న వేడుకకు హాజరైనందుకు గాను ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో గొల్లపూడి ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై ముందుగా వెళుతున్న ఇతను వెనక నుంచి వస్తున్న లారీ డ్రైవర్ సైడ్ కోసం రెండు మూడు సార్లు హారన్ కొట్టాడు. దీనిని అవమానంగా భావించిన మృతుడు లారీని ఆపి డ్రైవర్ తో వాదనకు దిగాడు. అక్కడి నుండి బయలుదేరి లారీ డ్రైవర్ వెళ్తున్న క్రమంలో ఆగ్రహానికి ఆవేదనకు లోనైన మృతుడు లారీని వెంబడిస్తూ సిరిపురం గ్రామంలో లారీని ఆపి డ్రైవర్ తో గొడవపడ్డాడు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ ఒక అడుగు వెనకకు వేసి తప్పయింది వదిలేయ్ అన్న అని తన దారిలో తాను వెళ్ళిపోతుండగా, తిరిగి వేగంగా తన ద్విచక్ర వాహనంతో కృష్ణాపురం గ్రామ వద్దకు చేరుకొని బండిని రోడ్డు పక్కకు ఆపి నడిరోడ్డుపై నిలబడి లారీని ఆపేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో నిలుపుదల చేసిన డ్రైవర్ తో మృతుడు దుర్భాషణలు ఆడుతూ ఆవేశంలో లారీ డ్రైవర్ ని కర్రతో కొట్టేందుకు యత్నించినట్లు సమాచారం. లారీనీ ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో ఎదురెల్లిన మృతుని ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే తీవ్ర రక్తస్రావంతో మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షి సమాచారం మేరకు ప్రమాద సంఘటన విషయాన్ని తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఢీ కొట్టి వెళ్లిపోయిన లారీ ఆచూకీ కనుక్కొనేందుకు తమదైన రీతిలో చర్యలు చేపట్టారు. ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన లారీ నెంబర్ ఆధారంగా సదరు లారీ ఎర్రుపాలెం మండలం ఇనగాలి గ్రామానికి చెందినదిగా, విజయవాడకు చెందిన రామిశెట్టి దుర్గారావు అనే డ్రైవర్ లారీలు నడుపుతున్నట్లుగా గుర్తించిన పోలీసులు జరిగిన సంఘటనపై వివరాలు సేకరించారు. దీంతో ప్రమాదానికి సంబంధించి మృతుడు వ్యవహరించిన తీరు అతను లారీ డ్రైవర్ పట్ల వ్యవహరించిన దురుసు ప్రవర్తన వెరసి తాను మృత్యు ఒడిలోకి పోయేందుకు తనకు తానుగానే ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లు వెల్లడైంది. ఈ ప్రమాదంలో మృతి చెందిన మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కాగా, ఇతనికి భార్య ఇరువురు చిన్న పిల్లలు ఉన్నారని, ఇతను ఏదో పత్రికలో విలేకరిగా పనిచేసాడని ప్రస్తుతం ఖమ్మంలో స్పీచ్ తెరపిస్టుగా పనిచేస్తున్నాడని తెలిసింది. తొలుత ప్రత్యక్ష సాక్షుల నుండి బ్లుకోర్టు పెట్రోలింగ్ సిబ్బంది సేకరించిన సమాచారంతో కేసును దర్యాప్తు చేసిన రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, విచారణ అనంతరం కేసును ప్రమాదవశాత్తు జరిగింది గా కాకుండా కావాలనే లారీ డ్రైవర్ ఢీకొట్టి వెళ్లిపోయినట్లు గుర్తించి కేసు నమోదు చేయగా, సీఐ డీ మధు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీ భార్గవి తెలిపారు. ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఆమె తెలిపారు.

## కార్మికుడి మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి



*ములకలపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*
ప్రమాదవశాత్తు మరణించిన గ్రామ పంచాయతీ కార్మికుడు బాణోత్ తరుణ్ మరణానికి ప్రభుత్వమే బాద్యత వహించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదరి ్శ ఎండి యూసఫ్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రం ములకలపల్లి ప్రధాన రహదారిపై కార్మికుల జెఏసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూలూరుపాడు మండలం చింతలతండా గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న తరుణ్ విధుల్లో భాగంగా కరెంట్ స్తంభం ఎక్కి దీపాలు మార్చే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ వైర్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. మరణించిన గ్రామ పంచాయతీ కార్మికుడి కుటుంబానికి జెఏసి తరపున సానుభూతిని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ విధానం తీసుకువచ్చి గ్రామ పంచాయతీ కార్మికులతో చేయలేని పనులు చేపిస్తుండటంతో అనేక మంది ప్రమాదాలకు గురౌతున్నారని అన్నారు. దీంతో కార్మికుల కుటుంభాలు చిన్నాభిన్నం అవుతున్నాయని వాపోయారు. గ్రామ పంచాయతీ కార్మికులకు రక్షణ కరువైందని అన్నారు. కార్మికుడు తరుణ్ మరణానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకొని కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని లేని యెడల భవిష్యత్ పోరాటాలకు సిద్ధం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక జెఏసి నాయకులు గంటా శ్రీనివాసరావు, చిక్కుల శ్రీనివాస్, వగ్గెల దారయ్య, మేకల రమేష్, కనకం చిన్నయ్య, ఏసుబాబు, బత్తుల సంజీవరావు, కుంజా రవి, బబూరావు, పొక్కిలి నరేష్, కొక్కెరగడ్డ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ చౌదరిని పరామర్శించిన నాయకులు



*కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*
ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రధాన అనుచరుడు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ భర్త భాగం ప్రభాకర్ చౌదరిని బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని రమేష్, బయ్యారపు నరేందర్, తాళ్ళూరి రమేష్, దామాల ఏసు, దామాల రాజు, మాజీ ఎంపిటిసి ధరావత్ రవికుమార్ తదితరులు పరామర్శించారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రభాకర్ చౌదరిని పరామర్శించారు.

## నాస్ పరీక్షలపై సమీక్ష



*కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*
డిసెంబర్ 4వ తేదీన జరిగే నాస్ పరీక్షలపై సమీక్షా సమావేశంలో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. డిసెంబర్ 4న జరిగే 3, 6, 9 నాస్ పరీక్షలపై ముందస్తు సమీక్ష, కాంప్లెక్స్ హెచ్ఎంలు నూతనంగా విధుల్లో చేరిన ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించాలని, అమ్మ ఆదర్శ కమిటీల నిధుల వినియోగంపై, ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాట్లు, నిధుల వినియోగం కాంప్లెక్స్‌లకు వచ్చిన నిధుల వినియోగం, పాఠశాల సమయపాలన, విద్యాబోధన లాంటి అంశాలపై సమీక్షా సమావేశం మండల విద్యాశాఖాధికారి నివేదిత అంశాల వారీగా సమీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పోట్రు మధు, పద్మ, రమణయ్య పాల్గొన్నారు.

## భక్తరామదాసు మందిరంను సందర్శించిన డిల్లీ అధికారి



*నేలకొండపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పరిశీలించేందుకు డిల్లీకి చెందిన అధికారి రవిచంద్ర తాడిగడప బుధవారం నేలకొండపల్లి గ్రామం లోని భక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రి రమేష్ పాల్గొన్నారు.

**రెండు కిడ్నీలు చెడిపోయాయి.. వైద్యం కోసం సహాయం చెయ్యండి**

**-నిరుపేద పెదపాక ఉపేందర్‌రావు అభ్యర్ధన**



*నేలకొండపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*
రెండు కిడ్నీలు ఫెయిల్ అయిపోయి వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత ఏమాత్రంలేని బైరవునిపల్లి గ్రామంకు చెందిన నిరుపేద వ్యక్తి పెదపాక
ఉపేందర్‌రావు దాతల సహాయం కోసం అర్ధిస్తున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బైరవునిపల్లి గ్రామంకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పెదపాక ఉపేందర్‌రావు గత కొద్ది రోజుల క్రితం రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారోగ్యం పాలేనారు. వారానికి మూడు సార్లు పెదపాక ఉపేందర్‌రావు కు దయాలసిస్ చేయించుకోవాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి వచ్చే నెలసరి పించన్ మీదనే ఉపేందర్‌రావు కుటంబం ఆధారపడి ఉంది. ఉపేందర్‌రావు భార్య కూడా వికలాంగురాలు. పెదపాక ఉపేందర్‌రావు అనారోగ్య పరిస్దితులను తెలుసుకున్న బాబు జగజ్జీవన్‌రామ్ అంబేద్కర్ యూత్ వారు హైదరాబాద్ లోని వాస్కులర్ కేర్ సెంటర్ హస్పిటల్‌లో ఉన్న పెదపాక ఉపేందర్‌రావును కల్సి రూ.7,200లు ఆర్ధిక సహాయం అందచేసారు. మరింతగా ఆర్ధిక సహాయం చేసే దాతల కోసం అనారోగ్యంతో ఉన్న పెదపాక ఉపేందర్‌రావు కన్నీటితో వేడుకుంటున్నాడు. ఆర్ధిక సహాయం అందచేయాలను కునే దాతలు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్‌లను సంప్రదించి వైద్యం కోసం తగిన ఆర్ధిక సహాయం చేయాలని బాధితుడు పెదపాక ఉపేందర్‌రావు కోరుతున్నారు.

## రెండవ రోజు కొనసాగిన ఎద్దుల బలప్రదర్శన పోటీలు



*నేలకొండపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*
కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని రాజేశ్వరపురం గ్రామం నందు జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల స్దాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు రెండవ రోజైన బుధవారం యధావిధిగా కొనసాగాయి. ఈ పోటీలలో నాలుగు పళ్ళ ఎద్దుల బలప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 7 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎద్దుల బలప్రదర్శన పోటీల నిర్వాహకులు తన్నీరు కృష్ణమూర్తి, ఎర్రబోయిన నర్సయ్య, దండా సత్యనారాయణ, రాసాల కనకయ్య, జటంగి వెంకన్న, దండా రంగయ్య, ఇస్లావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో మూడు రోజులు పోటీల్లో గెలిచిన విజేతలు



*వైరా, నవంబర్13,ప్రభాతవార్త:*
వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో పదో జోనల్‌స్థాయి స్పోర్ట్స్ మూడోరోజు విజేతలు మూడో రోజు విజేతలు వివరాలు
అండర్14 విభాగంలోడిస్కస్‌త్రో పోటీలో
ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా పి.కీర్తి(నేలకొండపల్లి), పి.సుప్రియ(ఇల్లందు), ఆర్.ప్రశాంతి(పాల్వంచ)
హైజంప్ పోటీల్లోప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులు వరుసగా జి.శ్రీహర్షిని(ఇల్లందు, బి.వైష్ణవి(ఇల్లందు), రేష్మ(వైరా)400 మీటర్స్ పరుగు పందెంప్రథమ, ద్వితీయ, తృతీయ సాథనాలు వరుసగా ఎస్.భార్గవి(వైరా), జి.మంజని(కల్లూరు), మహాలక్ష్మి(ఇల్లందు)600 మీటర్ల పరుగు పందెంప్రథమ, ద్వితీయ స్థానాలు వరుసగా టి.రెసోనా(వైరా), పి.స్రవంతి(కల్లూరు), జి.మంజుని(కల్లూరు), టెన్నికాయిట్ పోటీల్లో ప్రథమ స్థానం, దానవాయిగూడెం ద్వితీయ స్థానం, వైరా చదరంగ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు వరుసగా జి.హర్షిత(అడవిమల్లెల), ఎన్.షణ్ముఖ(ఎర్రుపాలెం), జె.శ్రీకళ(నేలకొండపల్లి)క్యారమ్స్ డబుల్స్‌లో
ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా టి.దైవన్య-విద్యశ్రీ(నేలకొండపల్లి), ఆర్.స్వర్ణ-మనస్విశ్రీ జ్యోష్ణ(కూసుమంచి), జి.వెన్నెల(బి.ఉదయశ్రీ(టేకులపల్లి)ఓవరాల్ ఇంచార్జి కె.శ్రీదేవి ఆధ్వరనయంలో ఈరోజు అండర్ 14,17,19 విభాగాల్లో ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ రోజుజరిగిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో బోస్,శ్రీత, రంగారావు, రామ్మోహన్, టి.సాయికిరణ్, సంజీవరెడ్డి, రాజేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం



*వైరా, నవంబర్13,ప్రభాతవార్త:*
వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా ప్రాజెక్ట్ క్రింద రబీ సీజన్‌లో రైతులు వివిధ పంటలు సాగు చేసుకోవడం కోసం రిజర్వాయర్ నుండి నీటి విడుదల కొరకు రైతులు రైతు సంఘాల నాయకులతో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సమావేశం నిర్వహించారు. పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటనర్సిరెడ్డి, దొడ్డా పుల్లయ్య, రాజశేఖర్, సీతారాములు, మురళి, మట్టూరు కృష్ణారావు, కొల్లి రమేష్, ఆది ఆనందరావు, మందడపు మధుసూదన్‌రావు, యామాల గోపాలరావు, మచ్చా బుజ్జి, బొంతు రాంబాబు, ఇరిగేషన్ ఈఈ బాబురావు, డిఈ శ్రీనివాసరావు, ఏడిఏ కరుణ, ఏవో మంజుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దిపోత్సవాలకు ముస్తాబైన శివాలయాలు

### 15న సహస్ర దీపాలంకరణ

*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*
కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం జరిగే దీపోత్సవాలకు శివాలయాలు ముస్తాబైయ్యాయి.కామేపల్లిలోని బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయం, ఊట్కూరు రామలింగేశ్వరస్వామి దేవాలయం, రామకృష్ణాపురం సువర్చల సహిత ఆభయాంజనేయస్వామి దేవాలయాల్లో జరిగే సహస్ర దీపాలంకరణకు సర్వం సిద్ధం అయ్యాయి.దేవాలయ ప్రాంగణంలో స్వస్తిక్ శివలింగాకారం ఓంకారం వివిధ రూపాలలో వివిధ రంగులతో అలంకరించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపోత్సవంలో భాగస్వాములై స్వామి వారి కృపకు పాత్రులు కావల్సిందిగా ఆలయ కమిటీ ప్రతినిధులు బుధవారం కోరారు.

# ఇసుక ర్యాంపుల విషయంలో బినామీలను దరిచేరనివ్వవద్దు

**-ఇసుక ర్యాంపులను తనిఖీ చేసిన గిరిజన సంక్షేమ, మైనింగ్ శాఖ అధికారులు**



దుమ్ముగూడెం/చర్ల, ప్రభాతవార్త : ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకొని తమ గ్రామాలలోని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి ఆ గ్రామంలోని గిరిజనులకే అవకాశం కల్పించడం జరిగిందని గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ జిఎం శంకర్రావు అన్నారు. బుధవారం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచనల మేరకు దుమ్ముగూడెం మండలంలోని నందుల చలక, చర్ల మండలంలోని పెద్దపల్లి ఇసుక ర్యాంపులను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మైనింగ్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ మహిళలతో మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. ఐటిడిఏ పరిపాలన అధికారి రాంబాబు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జిఎం ఎల్లయ్య, టీఎస్ఎండిసి పీఎంఓ శంకర్ మరియు గ్రామంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 300ల మంది రామభక్తులకు అల్పాహారం పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు పరిమి. శ్రీనివాస రావు తన భక్తిభావాన్ని చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంఏలూరు జిల్లా బుట్టాయి గూడెం మండలం కండ్రికగూడెం గ్రామం పరిసర గ్రామాల నుండి రామాంజనేయులు గురు స్వామి ఆధ్వర్యంలో పాదయాత్రలో సుమారుగా 300 మంది పైగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం వచ్చిన సందర్భంగా భక్తులందరకి భద్రాచల హరిహర క్షేత్రం(అయ్యప్ప స్వామి వారి ఆలయం) నందు అల్పాహారం ఏర్పాటు చేశారు.గత ఏడు సంవత్సరాల నుండి కండ్రిక గూడెం నుండి పాదయాత్రగా భద్రాచలం వస్తున్న భక్తులందరికి పరిమి శ్రీనివాస రావు అల్పాహారం ఏర్పాటు చేయటం గమనార్హం.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు బుద్ధా నర్సింహారావుస్వామి,సాయిబాబా మాలధారణ భక్తులు రామ్మోహన్, చెన్నం కొండాబాబా,అజయ్ బాబా, వెంకట్ కుమార్, వెల్లంకి రవి స్వామి, భక్తులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడిని హేయమైన చర్య

**-ఖండించిన ఆదివాసీ నాయకులు**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఎ ట్రైబల్ మ్యూజియం ప్రాంగణంలో బుధవారం ఆదివాసీ నాయకులు ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి మహిళ చైతన్య శక్తి నాయకురాలు కోండ్రు సుధారాణి మాట్లాడుతూ .. ఈ నెల సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కొరకు ట్రైబల్ బాగోగుల గురించి ఆలోచించేటటువంటి ఒక ఐఏఎస్ అధికారి పై దాడి చేయడం ఇది చాలా ఆమానుషమని తీవ్రంగా మండిపడ్డారు. ఈ యొక్క దాడి భద్రాచలం ప్రాంత ఆదివాసీలకు చాలా బాధాకరమైన విషయమని ఆదివాసి సంఘాల తరఫున ఖండించారు. ఆ అధికారి భద్రాచలం ఐటిడిఏ పిఓగా 2023 - 2024 వరకు పని చేసే తరుణంలో ట్రైబల్ అభివృద్ధి ఆదివాసుల బాగోగుల కొరకు పాటుపడిన సందర్భాలు ఉన్నాయని, అటువంటి ఐఎఎస్ అధికారిపై దాడి చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ యొక్క దాడి వెనక ఉన్నటువంటి పరిస్థితి పై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి సంఘం డివిజన్ నాయకులు సోందె మల్లు దొర, కూరం బొర్రయ్య, కారం గోపాల్ రావు, ఆదివాసి మహిళ చైతన్య శక్తి నాయకురాలు శీలం దుర్గ, కమల ఉద్యోగ సంఘం నాయకులు కోండ్రు వీరస్వామి, తెల్లం చలపతిరావు, ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు జగడి బాలు సురేష్ పాల్గొన్నారు.

# చిన్న రాయిగూడెంను గ్రామ పంచాయతీగా చేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:



మణుగూరు మున్సిపాలిటీలోని చిన్నరాయిగూడెంను గ్రామపంచాయతీగా చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన బుధవారం చిన్నరాయిగూడెం గ్రామంలో నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనేక రకాల సమస్యలతో అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామం ఉందని, ఎంతో మంది నిరుపేదలు గ్రామంలో ఉన్నారని వారికి ఉపాధి హామీ పనిలేక ఇబ్బందులు పడుతన్నారని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ నుంచి గ్రామాన్ని విడదీసి గ్రామ పంచాయతీగా చేయాలని అప్పడే ఉపాధి హామీపనులతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సీపీఐ వంద సంవత్సరాల వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామ శాఖ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు మున్నా లక్ష్మీకుమారి, సొందే కుటంబరావు, దుర్గ్యాల సుధాకర్ పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:

ఇటీవల పాల్వంచ కేటీపీఎస్-7స్టేజ్‌లో నిర్వహించిన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్టు కబడ్డీ, ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జట్టు పుట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ద్వితీయస్థానం కైవసం చేసుకున్న సందర్భంగా మంగళవారం బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న తన కార్యాలయంలో ప్రత్యేకంగా క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను సంస్థ ఎల్లవేళలా ప్రోత్సహిస్తుందన్నారు. అన్ని హంగులతో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందని, ఉద్యోగుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సత్యనారాయణ మూర్తి, స్పోర్ట్స్ సెక్రటరీ కల్తి నర్సింహారావు, డి.రమేష్, పి.రవితేజ, యం. నాగేశ్వరరావు, ఆర్. మురళి, జి.విజయ్‌రావు, డి.సురేష్, డి.వెంకటేశ్వర్లు, జి.గని, జి.సంపత్‌రెడ్డి, పి.రవికుమార్, పిహెచ్ .ప్రశాంత్, బి.హేమ్లా, సిహెచ్ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**-మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, ప్రతి క్కరూ సైబర్ క్రైమ్, కొత్త చట్టాల పట్ల అవగాహ కలిగి ఉండాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, డ్రగ్స్, కొత్త చట్టాలపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ రహిత సమాజం తయారు కావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు మాదక ద్రవ్యాలు యువతపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయని అన్నారు. అనంతరం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. తొలుత మణుగూరు పట్టణంలో పోలీసులు, యువత, విద్యార్థులు కలిసి అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మేడా ప్రసాద్, ఎస్సై రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధం కావడమే శిరోధార్యం

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




గిరిజన కార్మికుల ఏడు రోజులుగా ఆకలి కేక పేరిట ఐటీడీఏ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్పటికీ ప్రభుత్వంగాని, జిల్లాలోని ఎమ్మెల్యేలు కానీ ఏమాత్రం స్పందించడం లేదని కావున కార్మికులందరూ నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి పిలుపునిచ్చారు. ఏడవ రోజు జరిగిన దీక్షలో బ్రహ్మచారి పాల్గొని మాట్లాడారు. ఆకలిబాదలు తీర్చండి లేదంటే సమ్మెస్తామని పియంహెచ్చ్ హాస్టల్ వర్కర్స్ నోటీస్ ఇచ్చి దీక్షలుచేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యంగా పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు గిరిజన ఎమ్మెల్యేలకు గాను ముగ్గురు గిరిజన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశామని వారు సైతం సమస్యపై అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కావున అన్ని మండలాల్లో ప్రజాసంఘాలను, రాజకీయ పార్టీ లను కలిసి మద్దతు కూడగట్టాలని, పోరాటంలో విద్యార్థి, యువజన సంఘాలతో పాటు ఆదివాసీ సంఘాలను సైతం మద్దతుగా నిలబెట్టేందుకు సన్నాహాలు చేయాలని సిఐటియు కార్మికులకు విజ్ఞప్తి చేసింది. 22 నెలలు గాను ఐటిడిఎ పివో 6 నెలల జీతం ఇచ్చారని ఇంకా 16 నెలలజీతాలు రావాల్సి ఉందని, గిరిజన కార్మికులు వేతనాలు లేకుండా పస్తులు ఉంటున్నారని మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి విడనాడాలని, వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 15,16 తేదీల్లో జిల్లాలో ఉన్న 22 పోస్టుమెట్రిక్ హాస్టల్ వార్డులకు వారితో పాటు భద్రాచలం,పాల్వంచ, ఇల్లందు ఏటిడబ్ల్యూ కార్యాలయాల్లో అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం సమ్మెకు వెళ్లాలని సమ్మె జరిగితే విద్యార్థులకు ఎదురయ్యే ఇబ్బందులకు ఉమ్మడి జిల్లాలో ని ముగ్గురు మంత్రులు, జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలు, ఐటీడీఏ అధికారులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. బ్రహ్మచారి వెంట సిఐటియు నాయకులు నాగరాజు ఉండగా.. దీక్షల్లో హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జయ, తిరుపతమ్మ,,రాజ్యలక్ష్మి,శ్రీను,సుభద్ర, పాల్గొన్నారు.

# చదువుకి ఆర్థిక స్థోమత అడ్డంకి కాకూడదు

**యువత నిశ్వార్థంగా ముందుకు సాగాలి**

**దేశం కోసం పాటుపడాలి**

**తులసి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్**

**తులసి రామచంద్ర ప్రభు**



చర్ల, ప్రభాతవార్త :

విద్యార్థి దశ నుండే అంకితభావంతో పట్టుదల బాగా చదువుకోవాలని చదువుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాకూడదని తులసి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ తులసి రామ చంద్ర ప్రభు అన్నారు. ప్రతి స్పందన సేవా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక సాయం అందిస్తుంది. సంస్థ 17 వ వార్షికోత్సవం దేవభక్తుని నందీశ్వరుడు పుష్పావతి కళా భవన్ భుదవారం జరిగింది. సంస్థ అధ్యక్షుడు షేక్ షాజాహన్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. నిరుపేద విద్యార్థులకు సాయం చెయ్యడం ద్వారా వారు ఉన్నత స్థితికి చేరుకోని పుట్టిన ఊరుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఓ తరన్ టాటా అజీమ్ ప్రేమ్ అబ్దుల్ కలామ్ లాంటి ఎందరో మహనుబావులు మన దేశం కోసం కృషిచేసారని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని అన్నారు. నీను నాదేశం కోసం నేటి యువత కోసం 29 సంవత్సరాలుగా స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నానని ఇప్పటికి ఇరవై రెండు కోట్ల రూపాయలు సహాయం చెయ్యడం జరిగిందని అన్నారు. చిన్నతనం ఆర్థిక స్థోమత వల్ల కొందరు సాయం చెయ్యడంతో చదువు సాగిందని నాటి సాయం వల్లే నీను ఇంతవాడిన అయ్యానని మీరు అదే స్ఫూర్తిగా నలుగురి సాయం చేసే సేవా గుణం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చింతూరి వెంకట్రావు జునియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ దొడ్డి తాతారావు యడారి భూపతి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య పున్నం రామకృష్ణ జవ్వాదొ రవి చింతా నాగేంద్రబాబు సాంబమూర్తి కస్పూర్బా ప్రిన్సిపాల్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**ఎంఆర్‌పిఎస్ నేత మంద కుమార్ మాదిగ**

చెన్నారావుపేట, నవంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఎస్సీ వర్గీకరణతోనే జరుగాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ నేత మంద కుమార్‌మాదిగ అన్నారు. ఈ మేరకు ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం చెన్నారావుపేటలో బుదవారం నిర్వహించారు. ఇందులో జాతీయ నేత మంద కుమార్‌తో పాటు వేల్పుల సూరన్న, అధికార ప్రతినిధి కొర్ర బిక్షపతి, బిర్రు మహేందర్, దళితరత్న కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీం కోర్టు తీర్పు ఈవ్వడం జరిగిందన్నారు. ఆ తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రాలపై ఉందన్నారు. తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టకూడదన్నారు. వర్గీకరణ సాధనకు మాదిగ కులస్తులు ఐక్యతను చాటుకోవాలన్నారు.

**-ఎంఆర్‌పిఎస్ మండల కమిటి ఎన్నిక :** అనంతరం ఎంఆర్‌పిఎస్ నూతన మండల కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బొమ్మెర రవీందర్; ఉపాధ్యక్షులుగా మాదాసి రమేష్, ప్రధానకార్యదర్శిగా చిలువేరు రాజశేఖర్, కార్యదర్శిగా హరీష్, ఉపాధ్యక్షులుగా జన్ను రవి, కార్యదర్శులుగా గద్దల ప్రశాంత్, రంజిత్‌లు ఎన్నికక కాగా ఎంస్‌పి మండల అధ్యక్షులుగా పుటికల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయిన నారాయణ, మేకల సదానందం, కొమురయ్య, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ఎస్ ఐ రాజ్ కుమార్**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ**

**ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐలు రాజకుమార్,రాజేందర్**

పినపాక ప్రభాతవార్త



మాదకద్రవ్యాల వినియోగ రహిత సమాజ నిర్మాణంలో యువత బాధ్యతయూత సహకారం ఎంతో అవసరం అని, మాదక ద్రవ్యాల వ్యాప్తిని నిర్మూలించి భావితరాలకు డ్రగ్స్ రహిత సమాజాన్ని అందించాలని ఇ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, మణుగూరు డిఎస్పి ఆదేశాల మేరకు ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులతో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పటిష్టంగా యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిదంగా పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడం వలన వ్యక్తి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఎక్కువ ఉంటుందని, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాద్యతగా సహకరించాలని అయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ పదార్థాల అమ్మకం, వినియోగం, వ్యాప్తిని అరికట్టె నేపథ్యంలో యువత తమకు సమాచారం ఇస్తే డ్రగ్స్ ను కంట్రోల్ చేసి మంచి సమాజాన్ని నిర్మించవచ్చున్నారు. మత్తు పదార్దాల వ్యసనంతో ఉన్న వ్యక్తుల కుటుంబాలు చిన్నాబిన్నమవుతున్నయి అని అన్నారు. ఒక్కసారి మాదకద్రవ్యాలకు మనిషి అలవాటు పడితే జీవితంలో తన కుటుంబం ఎంతో కోల్పోయిన సందర్బలు ఎన్నో ఉన్నాయని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పాఠశాలలో, కళాశాలల్లో విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో కరకగూడెం ఎస్సై రాజేందర్, ఎక్సలెంట్ స్కూల్స్ డైరెక్టర్ యూసఫ్, ప్రిన్సిపాల్ నరేందర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం

బచ్చన్నపేట, నవంబరు 13 ప్రభాతవార్త :

పేదింటి పెళ్లికి పెద్దన్నలా ఆదుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ కొన్నె గ్రామానికి చెందిన చీర మహేందర్-మాధవి పుత్రిక అక్షయ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి పెళ్లి కానుకగా రూ. 5వేలు ఆర్థికసాయంను కోడూరు శివకుమార్ అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లగ సిద్దిరాములు, తాటికొండ నరసింహచారి, చెవిటి శ్రీకాంత్, చిలుక శ్రీకాంత్, పసుల కిష్టయ్య, పేర్న రాజకుమార్, మైల బలరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

జనగామ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :

ట్రిపుల్ ఐటీ బాసరలోని అమ్మాయి అనుమానాస్పద మృతిపై న్యాయం చేయాలని వెళ్లిన ఏబీవీపీ కార్యకర్తలపై జరిగిన దాడిని ఖండిస్తూ ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ అనుమానాస్పద స్థితిలో మృతిపై విచారణ చేయకుండా కనీసం తల్లిదండ్రులకు చెప్పకుండా ఒక అమ్మాయి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించడం ఎంతవరకు సరైందని ప్రశ్నించారు. ఘటన తెలుసుకున్న ఏబీవీపీ కార్యకర్తలు అమ్మాయికి న్యాయం జరగాలని అడిగేందుకు వెళ్లితే అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది కార్యకర్తలపై విచ్చలవిడిగా కర్రలతో దాడిచేయడానికి ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఘటన జరిగి రెండురోజులు కావస్తున్నా ప్రభుత్వం దానిపై స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులపట్ల విద్యపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పటికైనా అమ్మాయి అనుమానాస్పద మృతిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని, అలాగే విద్యార్థి కార్యకర్తలపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ హెచ్చరిస్తుందన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో సంఘటనపై రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, దొంగోని వంశీ, దేవులపల్లి నితీష్, మహేందర్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మట్టెలు బహుకరణ

బచ్చన్నపేట, నవంబరు 13 ప్రభాతవార్త :

మండలంలోని పడమటి కేశ్వాపూర్ గ్రామానికి చెందిన రాగురొప్పుల పద్మ-ఆనందం ల కుమార్తె అశ్విని వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ వారు పుస్తెమట్టెలు అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమది నిరుపేద కుటుంబం అని, తమ బిడ్డ పెళ్లికి సాయం చేయగలరని ఫౌండేషన్ బృందానికి తెలుపగా ఫౌండేషన్ యాజమాన్య నిడిగొండ నరేష్‌కుమార్, నూకల భాస్కర్‌రెడ్డి వెంటనే స్పందించి బుధవారం ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు ఆముదాల భూపాల్‌రెడ్డి, గణేష్ ద్వారా వారి నివాసానికి వెళ్లి అందించారు. అడిగిన వెంటనే పుస్తె, మట్టెలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గొట్టె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## కాళోజి నారాయణరావును దర్శంగా తీసుకోవాలి

దుగ్గొండి, నవంబర్ 13, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేశారని ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు నరేందర్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం హైస్కూల్‌లో కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అన్న కాళోజి నినాదం నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. అక్షరాన్న ఆయుదంగా మలించి మాటల తూటాలతో ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని దారపోసిన యోదుడు కాళోజి నారాయణ రావు అన్నారు. కవిగా రచయితగా సమాజంలోని అన్యాయాలకు, అనిచివేతలకు వ్యతిరేకంగా పోరాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనకు పరితపించిన వ్యక్తి కాళోజి నారాయణరావు అన్నారు. ఉపాధ్యాయులు ఊర్మిల, ఇంద్రసేనారెడ్డి, రమేష్, మన్నెం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని వినతి

నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త

బీసీ కమిషన్‌కు నర్సంపేట గంగపుత్ర సంఘం నాయకులు బీసీ కులాలకు జరుగుచున్న మోసంను స్థానిన సంస్థల ఎన్నికల్లో వారికి కావలసిన రిజర్వేషన్‌ను పెంచాలి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ బీసీలలో ఏ, బీ, సీ, డీలకు వాటప్రకారం రిజర్వేషన్ కల్పించాలి అని వినతిపత్రం సమర్పించారు. బీసీ ఏ కులానికి జరుగుచున్న కుట్రలను, కులస్తులు గమనించాలని ఇతర కులస్తులను బీసీ ఏ కులంలో చేర్చరాదని వారు కమిషన్ చైర్మన్ బుసని వెంకటేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారు గుంటి కిషన్, ఎర్రబోయిన కిషన్, జీజుల సాగర్, పూస ఏకాంబరం, డా. బయ్య సాంబమూర్తి, గుంటి సురేందర్ పాల్గొన్నారు.